@vaartanews @mvnewstv

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

www.mivaartanews.com

TGBIL/25/A0512

ఆదివారం
22 నవంబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :135
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. విభిన్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తాస్పూర్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికీ అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ బయోడాటా పంపగలరు
91-8522888459 9515342857

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

వరదలకు చెక్..
వ్యర్థాలతో విద్యుత్!

- రూ.20 వేల కోట్లతో పట్టణాల అభివృద్ధి!
- వాతావరణ మార్పులను తట్టుకునేలా నగరాల తీర్చిదిద్దకం
- పర్యావరణ పరిరక్షణ, వరద ముప్పు నివారణకు ప్రాధాన్యం
- విశ్వనగరాల దిశగా తెలంగాణ పట్టణాలు
- వరంగల్, హనుమకొండపై ప్రత్యేక దృష్టి



హైదరాబాద్

రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.20 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వాతావరణ మార్పులను తట్టుకునేలా, పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా పట్టణాలను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పురపాలక శాఖ రూపొందించిన ప్రతిపాదనలపై శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పట్టణ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు పురపాలక శాఖ రూ.20 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడుల బ్యాంకు, జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకుతో పాటు దేశీయ ఆర్థిక సంస్థల సహకారంతో ప్రాజెక్టులను చేపట్టాలని యోచిస్తోంది. వరంగల్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు, - మిగతా 11 లో

12 ఏళ్లలో 50 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి!



- దేశ ఆలోచనా విధానంలో మార్పుతోనే అభివృద్ధి సాధ్యం: ప్రధాని మోదీ
- ఐఐటీ ఖరగ్‌పుర్ వజ్రోత్సవాల్లో ప్రసంగం..
- అంతరిక్ష, సెమీకండక్టర్ రంగాల్లో పురోగతిపై ప్రస్తావన
- పేదరికంపై ఆలోచనా విధానంలో మార్పు



ఒక్కో కుటుంబంలో ఒకరికే బీమా

- ఇందిరమ్మ కుటుంబ బీమా అందరికీ కాదు!
- ఒక్కో కుటుంబంలో ఒకరికే రూ.5 లక్షల జీవిత బీమా
- ఇంటి యజమాని లేదా సంపాదించే వ్యక్తికే అవకాశం
- ఇందిరమ్మ కుటుంబ బీమా మార్గదర్శకాలు విడుదల
- 18-59 ఏళ్ల వారికే ఇందిరమ్మ జీవిత బీమా

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకానికి మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ పథకం కింద అర్హులైన కుటుంబాల్లో ఒక్కరికి మాత్రమే జీవిత బీమా కల్పించనున్నారు. బీమా పొందిన వ్యక్తి మరణిస్తే వారి - మిగతా 11 లో



కశ్మీర్ లోయలో ఉగ్రవాదులే లేరు!

- ఆర్టికల్ 370 రద్దుతో వేర్పాటువాదానికి ముగింపు
- పుల్వామా ఎన్‌కౌంటర్‌లో చివరి క్రియాశీల కశ్మీరీ ఉగ్రవాది హతం
- అరుణాచల్ పోలీసులకు ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్ ప్రదానం చేసిన కేంద్ర హోంమంత్రి

డ్రగ్స్ రహిత భారత్..
2029 లక్ష్యం!

- హైదరాబాద్‌లోనూ డ్రగ్స్ చలామణి ఆందోళనకరం
- 2029 నాటికి దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలి!
- డ్రగ్స్‌కు బానిసలైన యువత మత్తులో తాము ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితికి చేరుకుంటున్నారు
- యువతను మాదకద్రవ్యాల బారి నుంచి కాపాడుకోవాలి



100 రోజులైనా ముగియని పార్లమెంట్ సమావేశాలు!

- డీలిమిటేషన్ బిల్లు కోసమే జాప్యం.. మోదీ సర్కారుపై కాంగ్రెస్ విమర్శలు
- మూడింట రెండొంతుల మెజారిటీ కోసం ప్రయత్నాలు: జైరాం రమేశ్ ఆరోపణ
- ప్రస్తుత లోక్‌సభ స్థానాలతోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్



తెలంగాణకు నమో భారత్
ర్యాపిడ్ రైలు!

- సికింద్రాబాద్ టు కరీంనగర్.. మూడున్నర గంటల్లోనే ప్రయాణం?
- పెద్దపల్లి, కాజీపేట మీదుగా కొత్త రైలు ప్రతిపాదన
- అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రయాణికులకు ఊరట
- నమో భారత్ లేదా మెమూ సర్వీసు కోసం ప్రయాణికుల డిమాండ్



హైదరాబాద్

తెలంగాణలో రైల్వే ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కొత్త రైలు సర్వీసు ప్రతిపాదన తెరపైకి వచ్చింది. సికింద్రాబాద్ నుంచి పెద్దపల్లి, కాజీపేట మీదుగా కరీంనగర్ వరకు నమో భారత్ ర్యాపిడ్ రైలు లేదా మెమూ (వీజువీఖ) రైలును ప్రవేశపెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ మార్గంలో ప్రత్యేక రైలు అందుబాటులోకి వస్తే సుమారు మూడున్నర నుంచి నాలుగు గంటల్లోనే కరీంనగర్ చేరుకునే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే దీనిపై రైల్వే శాఖ నుంచి అధికారిక ఆమోదం రావాల్సి ఉంది. ప్రస్తుతం కరీంనగర్ నుంచి కాచిగూడ మధ్య డెమూ ప్యాసింజర్ రైలు సర్వీసు అందుబాటులో ఉంది. ఈ రైలు జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మేడ్చల్ మీదుగా సుమారు 309 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఈ మార్గం - మిగతా 11 లో



అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్

- విమానం క్యాబిన్ లోకి ఇరుముడి తీసుకువెళ్లొచ్చు!
- విమానాల్లో ఇరుముడికి కేంద్ర పౌర విమానయాన శాఖ అనుమతి
- వరుసగా మూడో ఏడాది భక్తులకు వెసులుబాటు కల్పించిన కేంద్రం
- క్యాబిన్ బ్యాగేజీగా ఇరుముడి తీసుకెళ్లేందుకు గ్రీన్‌సిగ్నల్
- విమానాశ్రయాలు, సీఐఎస్ఎఫ్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు

పల్లె ప్రగతి ఏమైంది?

- రేవంత్ సర్కారుపై కేటీఆర్ ధ్వజం
- రేవంత్ పాలనలో పల్లె నుంచి పట్నం వరకు అభివృద్ధి కుంటుపడింది
- గ్రామ పంచాయతీల అభివృద్ధి వ్యయం తగ్గిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ విమర్శ
- ఆర్బీఐ నివేదికను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు





కల్తీ మద్యం మరణాలు ప్రమాదం కాదు.. ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం!

- బీజేపీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- మణిపూర్‌లో విషాదం..
- 15 మంది మృతి, 150 మందికిపైగా ఆస్పత్రిలో చికిత్స
- బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి..
- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

సంపాదకీయం

అసంపూర్తి చరిత్రతో ఎ జర్నీ ఆఫ్ లవ్

ఒక వ్యక్తి ఆత్మకథ కేవలం వారి వ్యక్తిగత జ్ఞాపకాల సేకరణ కాదు. అది వారి అంతరాత్మకు అద్దం పట్టే పత్రం. కానీ, కొందరి జ్ఞాపకాలు సానుభూతి కోరుకునే నాటకాలుగా మారినప్పుడు, చరిత్ర వాటిని ప్రశ్నించక తప్పదు.”భారత రాజకీయాల్లో అగ్రనాయకుల ఆత్మకథలు కేవలం వారి గతాన్ని నెమరువేసుకోవడానికి మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో కోల్పోయిన ప్రజాదరణను తిరిగి సంపాదించుకునే భావోద్వేగ అస్త్రాలుగా మారుతుంటాయి. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తాజాగా విడుదల చేసిన తన ఆత్మకథ బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్ అక్షరాలా ఇదే కోవకు చెందుతుంది. తన జీవితంలోని వ్యక్తిగత కష్టాలు, విషాదాలు, భావోద్వేగాలను ముందుపెట్టి దేశం మొత్తానికి తనను తాను ఒక నిస్సహాయ బాధితురాలిగా, త్యాగమూర్తిగా చిత్రీకరించుకునే ప్రయత్నం ఈ పుస్తకంలో అడుగడుగునా కనిపిస్తుంది. తన జీవిత ప్రయాణాన్ని భారతీయతకు ఆపాదించడం ద్వారా, సామాన్య ప్రజల కష్టాలతో తన రాజవంశపు అనుభవాలను ముడిపెట్టే ఒక కృత్రిమ ప్రయత్నం చేశారు. అయితే, క్షేత్రస్థాయి వాస్తవాల కోణంలో ఆలోచిస్తే? పూట గడవక కష్టపడే శ్రమజీవులు, నిత్యం కన్నీళ్లతో పోరాడే కోట్లాది సామాన్య కుటుంబాల జీవితాలకు, ఢిల్లీ అధికార కోటల్లో సర్వసౌకర్యాల మధ్య సాగిన గాంధీ కుటుంబపు ప్రయాణానికి అసలు పొంతన ఎక్కడుంది? ప్రతి కుటుంబం ఎదుర్కొనే సాధారణ కష్టాలను, త్యాగాలను తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ,అలాంటి కష్టాలు తాను పడినట్లుగాచెప్పుకుని మరోసారి సింపతీ కార్డ్ ప్రయోగించడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్న ఇక్కడ బలంగా ఉదయిస్తోంది. దశాబ్దాల పాటు దేశాన్ని, పార్టీని తమ గుప్పిట్లో పెట్టుకుని శాసించిన నాయకత్వం, నేడు రాజకీయంగా ఉనికి కోల్పోతున్న తరుణంలో ప్రజల సానుభూతిని ఓట్లుగా మలుచుకునేందుకే ఈ భావోద్వేగ నాటకానికి తెరలేపిందని చెప్పక తప్పదు. అంతకుమించి, ఈ 544 పేజీల పుస్తకం ద్వారా సోనియా గాంధీ కేవలం తన వ్యక్తిగత జ్ఞాపకాలను పంచుకోవడమే కాకుండా,కాంగ్రెస్ పార్టీ చరిత్రలో మాయని మచ్చలుగా మిగిలిపోయిన నిరంకుశ విధానాలను, అప్రజాస్వామిక కుటుంబ పాలనను,ప్రజాబలం లేని హైకమాండ్ సంస్కృతి ని సమర్థించుకునే ఒక విఫలయత్నం చేశారు. నాటి ఎమర్జెన్సీ వంటి చీకటి అధ్యాయాలను సైతం తప్పిదం అంటూనే ఇందిరా గాంధీని ప్రజాస్వామ్యవాదిగా వెనకేసుకురావడం, దశాబ్ద కాలం పాటు రాజ్యాంగేతర శక్తిగా తాను నడిపిన పాలనను గొప్ప సమన్వయంగా చిత్రీకరించుకోవడం ఇందుకు నిదర్శనం. చరిత్ర చేసిన తప్పులకు ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి, భావోద్వేగాల ముసుగులో ఆ నిరంకుశ పోకడలకు పవిత్రత ఆపాదించాలని చూడటం నేటి చైతన్యవంతమైన భారతీయ సమాజాన్ని మభ్యపెట్టే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు!సోనియా గాంధీ తన ఆత్మకథలో మాజీ రాష్ట్రపతి, అత్యంత మేధావి, కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాలుగా సేవ చేసిన అనుభవజ్ఞుడు ప్రణబ్ ముఖర్జీ ప్రధాని పదవిని ఆశించినట్లుగా అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. ఇది కేవలం చరిత్రను వక్రీకరించడమే కాకుండా, పార్టీలో ప్రతిభను అణచివేసే గాంధీ కుటుంబ నైజాన్ని మరోసారి బయటపెట్టింది. నిజానికి, ప్రణబ్ ముఖర్జీ లాంటి ఉద్దండుడైన నాయకుడిని ప్రధాని పదవికి ఎంపిక చేస్తే, ఆయన పార్టీలో ఏకు మేకు అవుతారని.. తన ఆధిపత్యానికి, హైకమాండ్ కనుసన్నల్లో జరిగే రాజకీయాలకు గండి కొడతారనే భయంతోనే సోనియా ఆ పదవిని దక్కకుండా చేశారనేది అందరికీ తెలిసిన వాస్తవం. పార్టీపై కుటుంబ పట్టు సడలిపోతుందనే ఏకైక కారణంగానే దేశానికి సేవ చేసే అత్యున్నత అవకాశాన్ని ప్రణబ్ దాకా రానివ్వకుండా అడ్డుకున్నారు. నేడు అదే విషయాన్ని తన పుస్తకంలో తిరగేసి, ప్రణబ్ ముఖర్జీనే పదవి కోసం ఆరాటపడ్డారని రుద్దేయడం సోనియా రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం. ఒక సీనియర్ నాయకుడిని రాజకీయ స్వార్థం కోసం ఎలా బలి చేశారనే దానికి ఈ ఆత్మకథే ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది.దేశాన్ని దివాళా స్థితి నుంచి గట్టెక్కించి ఆధునిక భారతానికి ఆర్థిక పునాదులు వేసిన మహానాయకుడి పేరును తమ చరిత్ర పుటల నుంచి తుడిచేయగలరేమో కానీ.. కోట్లాది భారతీయుల హృదయాల నుంచి మాత్రం చెరపలేరు!. భారతదేశం అత్యంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, బంగారాన్ని తాకట్టు పెట్టాల్సిన దుస్థితిలో ఉన్న వేళ..సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించిన దార్శనికుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు. కేవలం దేశ ఆర్థిక వ్యవస్థనే కాకుండా, రాజీవ్ గాంధీ మరణానంతరం సంక్షోభంలో పడ్డ కాంగ్రెస్ పార్టీని సైతం సుదీర్ఘకాలం అధికారంలో నిలబెట్టడంలో పీవీ పాత్ర అనన్యసామాన్యం. కానీ, సోనియా గాంధీ ఆత్మకథలో పీవీ నరసింహారావు ప్రస్తావన కనీవినీ రీతిలో విస్మరించబడటం యాదృచ్ఛికం కాదు. గాంధీ కుటుంబ కనుసన్నల్లో కాకుండా, తన సొంత మేధస్సుతో, స్వయంకృషితో దేశాన్ని నడిపిన పీవీ అంటే సోనియా గాంధీకి మొదటి నుంచీ తీవ్రమైన విభేదాలు ఉండేవి. తమ కుటుంబం వెలుపల ఏ నేత కూడా పార్టీకి, దేశానికి గొప్ప నాయకత్వం వహించకూడదనే సంకుచిత మనస్తత్వమే నాటి విభేదాలకు అసలు కారణం. ఆ కక్ష , అసూయ ఎంత తీవ్రంగా ఉండేదంటే పీవీ జీవించి ఉన్నప్పుడే కాకుండా, ఆయన మరణించిన తర్వాత కూడా కాంగ్రెస్ హైకమాండ్ అత్యంత అవమానకరంగా వ్యవహరించింది. 2004లో పీవీ కన్నుమూసినప్పుడు, దేశానికి ఐదేళ్ల పాటు ప్రధానిగా సేవలందించిన ఒక మహానాయకుడి పార్థివ దేహాన్ని కనీసం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం లోపలికి కూడా రానివ్వకుండా గేటు బయటే ఉంచి అవమానించిన చీకటి చరిత్ర సోనియా నాయకత్వానిది. ఢిల్లీలో ఆయన అంత్యక్రియలకు కనీసం స్థలం కేటాయించేందుకు కూడా మనసు రాని కఠిన వైఖరిని నాడు ప్రపంచం మొత్తం చూసింది. గాంధీ-నెహ్రూ కుటుంబానికి చెందని ఒక దక్షిణాది మేధావి దేశానికి ఆర్థిక విముక్తి కల్పించాడనే అక్కసుతో, ఆయన పేరును, కీర్తిని తొక్కేయడానికి నాడు అధికార పీఠంపై ఉండి అన్ని రకాల అవమానాలకు గురిచేశారు. ఇప్పుడు రెండు దశాబ్దాల తర్వాత కూడా ఆ ద్వేషం ఏమాత్రం తగ్గలేదని సోనియా తన ఆత్మకథ ద్వారా మరోసారి నిరూపించుకున్నారు. సొంత పార్టీ సీనియర్లు, పీవీ కుటుంబ సభ్యులు సైతం తప్పుబట్టే విధంగా, దేశ చరిత్రను మలుపుతిప్పిన పీవీ ప్రస్థానాన్ని తన పుస్తకంలో ఉద్దేశపూర్వకంగానే చెరిపివేయడం చరిత్రకు చేసిన ఘోర ద్రోహం. అప్పుడు పార్థివ దేహాన్ని పార్టీ ఆఫీసులోకి రానివ్వకుండా అవమానిస్తే, ఇప్పుడు అక్షరాల రూపంలోనూ ఆయన ఉనికి లేకుండా చేసి రెండోసారి అవమానించారు. తమ కుటుంబానికి భజన చేసేవారిని మాత్రమే ఆకాశానికెత్తుతూ, దేశం కోసం పనిచేసిన పీవీ లాంటి అసలైన దేశభక్తులను విస్మరించడం ద్వారా? కాంగ్రెస్ అంటే కేవలం ఒకే కుటుంబం, మిగతావారంతా అక్కడ కేవలం పనివారు మాత్రమేననే కఠిన సత్యాన్ని సోనియా గాంధీ తన కలంతోనే లోకానికి చాటిచెప్పారు ఒకప్పుడు భావోద్వేగ ప్రసంగాలతో, కన్నీటి గాథలతో ప్రజలను ఆకర్షించిన రోజులు ఎప్పుడో గతించిపోయాయి. నేటి సమాజం ఈ మొసలి కన్నీళ్లను నమ్మే స్థితిలో ఏమాత్రం లేదు. దేశ ప్రజానీకం ఎప్పుడూ మోసపోరని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచిన చీకటి రోజులను, ఎమర్జెన్సీ నాటి అరాచకాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదు.అంతిమంగా ఒక్క విషయం స్పష్టం గాంధీ కుటుంబానికి ఈ దేశం ఏమాత్రం రుణపడి లేదు. ఈ దేశ సంపద కానీ,రాజ్యాధికారం కానీ ఏ ఒక్క కుటుంబానికో దఖలు పడిన వారసత్వ హక్కు అంతకన్నా కాదు. సార్వభౌమాధికారం కలిగిన ప్రజాస్వామ్యంలో ఎల్లప్పుడూ ప్రజలే సర్వోన్నతులు. పడిపోయిన తమ కుటుంబ కీర్తిని తిరిగి పునరుద్ధరించుకోవడానికి,వాస్తవాలను మరుగున పరిచి రాసుకున్న ఈ కట్టుకథల పుస్తకం బిలాంగింగ్ రేపటి చరిత్ర ముందు ఒక దోషిగా నిలబడక తప్పదు!

యూపీలో మారుతున్న సమీకరణాలు



లక్నో : ఉత్తరప్రదేశ్ ఓటర్లలో బ్రాహ్మణుల సుమారు 10 నుంచి 12 శాతం వరకు ఉంటారు. రాష్ట్రంలోని 403 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100కు పైగా స్థానాల్లో వీరు గెలుపోటములను ప్రభావితం చేయగలరు. పరిపాలనలో ఠాకూర్ల ఆధిపత్యం ఎక్కువగా ఉందన్న భావనతో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై బ్రాహ్మణుల్లో అసంతృప్తి ఉందనే వార్తలు తరచూ వస్తున్నాయి. ప్రతిపాదిత యూజీసీ నిబంధనల వంటి వివాదాలు కూడా అగ్రవర్ణాల రాజకీయ చర్చలకు ఆజ్యం పోశాయి.సంప్రదాయకంగా వెనుకబడిన తరగతులు (పిచాడ్), దళితులు, మైనారిటీలను (అల్పసంఖ్యాక్) తన 'పీడీఏ' ఫార్ములా ద్వారా ఏకం చేయడానికి ప్రయత్నిస్తున్న ఎస్పీ.. ఇప్పుడు తమ విస్తృత సామాజిక కూటమిలో బ్రాహ్మణులకు కూడా చోటు ఉందని సంకేతాలు ఇస్తోంది.ఆగస్టు 5, 2026న లక్నోలో సోషలిస్ట్ నేత జనేశ్వర్ మిశ్రా జయంతి సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. పీడీఏ లోని 'ఖ' అంటే కేవలం పిచ్డా (వెనుకబడిన వర్గాలు) మాత్రమే కాదు, 'పండిట్' (బ్రాహ్మణులు) కూడా అని వ్యాఖ్యానించారుఅఖిలేష్ పర్యటన వెనుక రాజకీయ సంకేతాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. దశాబ్దాల పాటు 'తివారీ హాతా' కేవలం ఒక కుటుంబ నివాసంగానే కాకుండా, పూర్వాంచల్‌లో చరిత్రాత్మక బ్రాహ్మణ- ఠాకూర్ ఆధిపత్య పోరులో బ్రాహ్మణ వర్గానికి ప్రతినిధిగా, ఒక బలమైన రాజకీయ శక్తి కేంద్రంగా వెలుగొందింది. 2023లో మరణించిన హరిశంకర్ తివారీ దాదాపు నాలుగు దశాబ్దాల పాటు అప్రతిహత రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు. ఆయన పలుకుబడి ఎంతలా ఉండేదంటే కళ్యాణ్ సింగ్, రాజ్‌నాథ్ సింగ్ నుంచి ములాయం సింగ్ యాదవ్, మాయావతి వరకు ఉత్తరప్రదేశ్‌ను పాలించిన ముఖ్యమంత్రులందరూ తమ మంత్రివర్గాల్లో ఆయనకు స్థానం కల్పించారు.తివారీ మరణానంతరం ఆయన కుమారులు వినయ్ శంకర్ తివారీ, మాజీ ఎంపీ భీష్మ శంకర్ తివారీలు ఆయన రాజకీయ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు, కానీ, వారి ప్రభావం మునుపటి కంటే గణనీయంగా తగ్గింది. 1985 నుంచి 2007 మధ్య గోరఖ్‌పూర్‌లోని చిల్లుపార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి హరిశంకర్ తివారీ ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో 2007, 2012 ఎన్నికల్లో మాత్రమే ఆయన ఓడిపోయారు. ఆ తర్వాత మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన కుమారుడు వినయ్ శంకర్ 2017లో ఇక్కడి నుంచి గెలిచినప్పటికీ, 2022లో బీజేపీ అభ్యర్థి రాజేష్ త్రిపాఠి చేతిలో ఓటమి పాలయ్యారు.మాయావతి నాయకత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)తో కొంతకాలం సాగిన ప్రయాణం తర్వాత, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2021లో తివారీ కుటుంబం ఎస్పీలో చేరింది.1980వ దశకంలో తూర్పు ఉత్తరప్రదేశ్‌లో మాఫియా-రాజకీయ బంధాలు బలపడుతున్న సమయంలోనే హరిశంకర్ తివారీ ఎదుగుదల మొదలైంది. విద్యార్థి రాజకీయాలతో తన ప్రస్థానాన్ని ప్రారంభించి, ఆ తర్వాత ప్రభుత్వ కాంట్రాక్టుల రంగంలోకి అడుగుపెట్టిన ఆయన; ధనం, కండబలం, రాజకీయ పలుకుబడితో ఈ ప్రాంతంలో తిరుగులేని బ్రాహ్మణ నేతగా ఎదిగారు. 1985లో జైలులో ఉంటూనే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి అసెంబ్లీకి ఎన్నికై సంచలనం సృష్టించారు. పూర్వాంచల్ రాజకీయాల్లో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా ఆయన ఎదగడానికి ఇదే నాంది పలికింది.'హాతా'గా పిలిచే గోరఖ్‌పూర్‌లోని ఆయన నివాసం అనతికాలంలోనే ఒక రాజకీయ కేంద్రబిందువుగా మారింది. దాని ప్రభావం జిల్లా సరిహద్దులు దాటి విస్తరించింది. తివారీ కుటుంబానికి మరో బలమైన గ్యాంగ్‌స్టర్ వీరేంద్ర ప్రతాప్ షాహీతో దీర్ఘకాలిక వైరం ఉండేది. షాహీ నివాసాన్ని 'శక్తి సదన్' అని పిలిచేవారు. 'హాతా ఎబ శక్తి సదన్' వైరం తూర్పు యూపీ రాజకీయ చరిత్రలో ఒక భాగమైపోయింది. ఈ ప్రాంతంలో పాతుకుపోయిన బ్రాహ్మణ- ఠాకూర్ విభజన కోణంలోనే దీనిని చూసేవారు. 1990వ దశకం చివరలో షాహీ హత్య తర్వాత అధికార సమీకరణాలు మారిపోయాయి. ఇది పూర్వాంచల్ రాజకీయాల్లో తివారీ కుటుంబ స్థానాన్ని మరింత సుస్థిరం చేసింది.కాలక్రమేణా 'శక్తి సదన్ ఎబ హాతా' వైరం కాస్తా 'మఠం ఎబ హాతా' అనే కొత్త రాజకీయ రూపాన్ని సంతరించుకుంది. యోగి ఆదిత్యనాథ్‌తో ముడిపడి ఉన్న గోరఖ్‌నాథ్ మఠం.. ఈ ప్రాంతంలో ఠాకూర్ సామాజిక వర్గ రాజకీయ ప్రాబల్యానికి చిహ్నంగా నిలిచింది. ఫలితంగా బ్రాహ్మణ-ఠాకూర్ విభజన తూర్పు యూపీ రాజకీయాల్లో ఒక అంతర్లీన అంశంగా మారింది.హరిశంకర్ తివారీపై దోపిడీ, హత్య, కిడ్నాప్, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం వంటి రెండు డజన్లకు పైగా క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అయితే, ఏ ఒక్క కేసులోనూ ఆయనకు శిక్ష పడలేదు. ఆయన రాజకీయ పలుకుబడి, 'హాతా' చుట్టూ అల్లుకున్న ఆకర్షణ ఆయన ప్రజా జీవితంలో కీలకంగా మారాయి.యోగి ఆదిత్యనాథ్, తివారీ కుటుంబం మధ్య సంబంధాలు ఎప్పుడూ ఉద్రిక్తంగానే ఉన్నాయి. యోగి ప్రభుత్వం బ్రాహ్మణుల కంటే ఠాకూర్లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందన్న ఆరోపణలు యూపీ రాజకీయాల్లో తరచూ వినిపిస్తుంటాయి. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన వెంటనే పోలీసులు 'తివారీ హాతా'పై దాడి చేయడంతో ఈ వాదనకు మరింత బలం చేకూరింది. ఒక నేరస్థుడు లోపల దాక్కున్నాడనే కారణంతో పోలీసులు ఆ దాడి చేశారు. అయితే, పోలీసులు వెతుకుతున్న ఆ వ్యక్తి అప్పటికేముడు నెలలుగా బల్లియా జైలులో ఉన్నాడని తర్వాత తేలింది. దశాబ్దాల పాటు పోలీసులు అడుగుపెట్టడానికి కూడా సాహసించని 'హాతా'పై జరిగిన ఈ దాడి అప్పట్లో సంచలనంగా మారింది.గోరఖ్‌నాథ్ మఠం, తివారీ కుటుంబం మధ్య ఏర్పడిన ఈ విభేదాలు నేటికీ కొనసాగుతున్నాయి. ఇరు వర్గాలు రాజకీయంగా ఎడమొహం పెడమొహంగానే ఉన్నాయి; సయోధ్య దిశగా ఎలాంటి ప్రయత్నాలు కనిపించ లేదు. ఇటీవల హరిశంకర్ తివారీ స్వగ్రామంలో ఆయన విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన వేదికను కూల్చివేయడం పాత విభేదాలను మళ్లీ తెరపైకి తెచ్చింది. ఈ వివాదాన్ని అందిపుచ్చుకున్న సమాజ్‌వాదీ పార్టీ, ఈ ప్రాంతంలోని బ్రాహ్మణుల సెంటిమెంట్‌ను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది.తమ సంప్రదాయ ఓటు బ్యాంకును దాటి బ్రాహ్మణ ఓట్లలోకి చొచ్చుకుపోవాలని ఎస్పీ భావిస్తోందనడానికి ఇది స్పష్టమైన నిదర్శనం.తివారీ హాతాలో అఖిలేష్ యాదవ్ పర్యటన ఈ పెద్ద రాజకీయ వ్యూహంలో భాగమే. పూర్వాంచల్‌లో అత్యంత గుర్తింపు పొందిన బ్రాహ్మణ నేత కుటుంబానికి చేరువవ్వడం ద్వారా, పాత రాజకీయ విభేదాలను తిరిగి రాజేసి, దానిని ఎన్నికల అవకాశంగా మలుచుకోవాలని ఎస్పీ అధినేత ప్రయత్నిస్తున్నారు. రాజకీయాలపై 'హాతా', 'గోరఖ్‌నాథ్ మఠం' ప్రభావం ఇంకా బలంగా ఉన్న ఈ ప్రాంతంలో, అఖిలేష్ పర్యటన కేవలం ఒక రాజకీయ వారసత్వానికి నివాళులర్పించడం మాత్రమే కాదు; రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు బ్రాహ్మణులకు పంపిన ఒక పక్కా ప్రణాళికాబద్ధమైన సందేశం.

షెన్‌జెన్‌లో సాధించిందేమిటి?



అందరూ ఎదురుచూసిన అగ్రరాజ్య అధినేతల త్రైపాక్షిక సమావేశం గురువారం చైనాలోని షెన్‌జెన్‌లో ముగిసింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ముందు ఇద్దరిద్దరుగా మాట్లాడుకుని, అటుపై ముగ్గురూ చర్చించుకున్నారు. ప్రపంచంలో శాంతి, సుస్థిరతల్ని తామే కాపాడాల్సి వుంటుందని వారికి అనిపించినా, అనంతరం విడుదల చేసిన ఉమ్మడి ప్రకటన అందుకు అనుగుణంగా లేదు. అణుయుద్ధం జరగనీయరాదన్న సంకల్పం ప్రకటించారు సరే... కానీ అదెలా సాధ్యమనుకుంటున్నారో చెప్పలేదు.

ఇప్పుడు జరుగుతున్న రెండు ప్రధాన యుద్ధాలు-- ఉక్రెయిన్, పశ్చిమాసియా ఘర్షణల గురించి కనీస ప్రస్తావన లేకుండా వీరు సాధించబోయే శాంతి, సుస్థిరతలేమిటో ఎవరికీ తెలియదు. అయిదేళ్లుగా దారీతెన్నూ లేకుండా సాగుతూ, సమీప భవిష్యత్తులో పరిష్కారమవుతుందన్న ఆశ కూడా కనబడని ఉక్రెయిన్ యుద్ధానికి పుతిన్ బాధ్యుడైతే, పశ్చిమాసియా సంక్షోభ సృష్టికర్త ట్రంప్. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకూ, పశ్చిమాసియా యుద్ధంలో ఇరాన్‌కూ చైనా లోపాయికారీ సహకారం అందిస్తోంది. కానీ ఉమ్మడి ప్రకటన వాటిపై మౌనంగా ఉండిపోయింది. మరి వీరు ఎవరినుంచి ప్రపంచాన్ని కాపాడతామంటున్నారో అనూహ్యం. కనీసం మావల్ల ముప్పు ఉండబోదని ప్రకటిస్తే వేరే విషయం!

ప్రపంచానికి సారథ్యంవహిస్తున్నామని తమకు తాము భావించుకుంటున్న ఈ ముగ్గురూ... అందుకోసమైనా కనీస నైతిక విలువలు, జవాబుదారీతనం ప్రదర్శించే ప్రయత్నం చేయలేదు. ప్రపంచదేశాలన్నిటి దగ్గరా మొత్తం 12,000 అణ్వాయుధాలు పోగుపడ్డాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో రష్యా 5,420తో (దాదాపు 45 శాతం) అగ్రస్థానంలో ఉంటే, అమెరికా 5,042తో (దాదాపు 42 శాతం) రెండో స్థానంలో ఉంది. అంటే 87 శాతం అణ్వాస్త్రాలు ఈ రెండింటి దగ్గరే ఉన్నాయి. మూడో స్థానంలో ఉన్న చైనాకు 620 ఉన్నాయి. కానీ ఇప్పుడా సంఖ్యను శరవేగంతో పెంచుకుంటున్నదంటున్నారు. నిజంగా శాంతి సుస్థిరతలు సాధించదల్చుకుంటే, ఈ మూడూ వాటినిస్వచ్ఛందంగా వదులుకోవాలి. కనీసం వాటి నియంత్రణకు ఏం చేయదల్చుకున్నాయో చెప్పాలి. కానీ ఆ మాటెక్కడా లేదు. అణుప్రమాదాల తగ్గింపు, అణ్వాయుధ వ్యాప్తి అరికట్టడం మరెలా?

ఇంతకన్నా 1986నాటి రెక్జావిక్ శిఖరాగ్రం నయం. నాటి అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్, పూర్వపు సోవియెట్ అధినేత మిఖాయిల్ గోర్బచెవ్ అణ్వాస్త్రాల తొలగింపు ఒప్పందంపై సంతకం చేసేందుకు సంసిద్ధులయ్యారు. కానీ చివరి నిమిషంలో 'స్టార్‌వార్స్'కు స్వస్తి చెప్పేందుకు రీగన్ నిరాకరించటంతో అది కాస్తా నిలిచిపోయింది. అయినా సరే, అనంతర కాలంలో అణ్వాయుధాల నియంత్రణ ఒప్పందాలకు అది తోడ్పడింది. 1991లో అమెరికా అధినేత జార్జి బుష్, సోవియెట్ అధినేత గోర్బచెవ్ సంతకంచేసిన వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం (స్టార్ట్--1) 1994లో మొదలై2009లో ముగిసిపోగా, 2010లో ఒబామా హయాంలో రష్యాతో న్యూ స్టార్ట్‌ఒప్పందం కుదుర్చుకున్నారు. అంటే కనీసం అరకొరగానైనా అప్పట్లో అణ్వాయుధాల పరిమితికి అగ్రరాజ్యాలు సిద్ధపడ్డాయి. మరి ఇప్పుడో?! ఏమీ సాధించకుండా ఎవరి దారిన వారు నిష్క్రమించారు.

ఉల్లంఘించేవారిని శిక్షించే వ్యవస్థ లేకుండా ప్రపంగీ శాంతి ఎలా? అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీజే) వీరి దృష్టిలో 'దుష్ట సంస్థ'. దాంతోపాటు మరికొన్ని సంస్థలు కూడా వాటి పరిధిని దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపణ! ఐసీజే ఉనికిలో ఉండగానే ఇంత అరాచకం చేస్తున్నవారు 'దొంగకు తాళంచెవులు అప్పగించినట్టు' శిక్షించే బాధ్యత తమకే ఇవ్వాలని భావిస్తున్నట్టున్నారు. వాస్తవం ఏమంటే, ప్రపంచం ఇప్పుడు ఎవరి చేతుల్లోనూ లేదు. ద్వి ధ్రువ, ఏక ధ్రువ ప్రపంచాలు అంతరించాయి. ఇప్పుడు ఏ ధ్రువాలతోనూ పనిలేకుండా ఎవరికి వారే మరో దేశంతో ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చు కుంటున్నారు. కూటములుగా ఏర్పడుతున్నారు. ఏ అగ్రరాజ్యంతోనూ సంబంధంలేకుండా మిగిలిన దేశాలు కలుద్దామని ఇప్పటికే కెనడా ప్రధాని మార్క్ కెర్నీ ప్రతిపాదించారు. ఆ దిశగా కదలిక మొదలైంది. తమకున్న ఈమాత్రం పెద్దరికాన్నయినా నిలుపుకొంటాయో, దీన్ని కూడా కోల్పోతాయో తేల్చుకోవాల్సింది ఈ అగ్రరాజ్యాలే.

ఉప్పల్ నల్లచెరువు వద్ద జన్మదిన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





- నవంబర్ 27న వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.. నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచనలు

ఉప్పల్, నవంబర్ 21 (మన మీ వార్త):

ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఈ నెల 27వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉప్పల్ నల్లచెరువు వద్ద జన్మదిన వేడుకల కోసం చేపడుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వేడుకల నిర్వహణకు సంబంధించి వేదిక నిర్మాణం, సభా ప్రాంగణం ఏర్పాట్లు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై నాయకులతో సమగ్రంగా చర్చించారు. జన్మదిన వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.వేడుకల సందర్భంగా రద్దీని క్రమబద్ధీకరించడం, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చూడడం, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం, కార్యక్రమం సజావుగా జరిగేలా వివిధ విభాగాల నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు.ఉప్పల్ నల్లచెరువు వద్ద నిర్వహించనున్న జన్మదిన వేడుకలను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తున్నాయని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్ల సంక్షేమానికి ఆరోగ్య బీమా కల్పించిన బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్





- ఉప్పల్‌లో పెయింటర్ల సంఘం సభ్యులకు ఆరోగ్య బీమా చేయించిన ట్రస్ట్ చైర్మన్ నెర్రం భాస్కర్ గౌడ్

ఉప్పల్, నవంబర్ 21 (మన మీ వార్త):

కార్మికులు, వృత్తి నిపుణుల సంక్షేమానికి తోడ్పడాలనే సంకల్పంతో బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ నెర్రం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని మండే మార్కెట్ ప్రాంతంలో పెయింటర్ల సంఘం సభ్యులకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించారు. పెయింటింగ్ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికులకు అనారోగ్య సమయాల్లో ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా పెయింటర్ల సంఘం అధ్యక్షుడు జోషిఫ్, బాలస్వామి, రవికుమార్, రామ్ ప్రసాద్, కేసవులు, రంగయ్య, శ్రీనివాస్, నరరాజ్, ప్రసాద్ కె., డేవిడ్, నరసింహ తదితరులకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించారు. అలాగే సంఘంలోని ఇతర సభ్యులకు కూడా బీమా సదుపాయం అందించే కార్యక్రమంలో భాగంగా ఈ చర్య చేపట్టారు.కష్టపడి పనిచేసే కార్మికుల కుటుంబాలకు ఆరోగ్య భద్రత ఎంతో అవసరమని, వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ నెర్రం భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం పెయింటర్ల సంఘం సభ్యుల్లో ఆనందాన్ని నింపింది.

ఖాజాగూడ, పాత రామంతాపూర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం: మహమ్మద్ రఫీక్

రామంతాపూర్, నవంబర్ 21 (మన మీ వార్త):

రామంతాపూర్ పరిధిలోని ఖాజాగూడ, పాత రామంతాపూర్ మసీదు వెనుక గల్లీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్ ఈ పనులకు శ్రీకారం చుట్టారు.కాలనీల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులను తొలగించి సౌకర్యవంతమైన ప్రయాణానికి వీలు కల్పించడమే ఈ పనుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ రామంతాపూర్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులపై స్థానికులు హర్షం వ్యక్తం



చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫీక్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ రాజారెడ్డి, మహమ్మద్ ముస్తాక్, అరుణ్ సాయి, గంగపుత్ర భాస్కర్, నార్ల అశోక్, లాగుసాని శ్రీనివాస్ గౌడ్, ఎం.డి. నయీమ్, రాజ్ కుమార్, ఎం.డి. మతీన్,



ఎం.డి. షకీల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధి పనులతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ ప్రాధాన్యమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

కాంగ్రెస్ లో పార్టీలో ప్రజా స్వామ్యం ఎక్కువైంది

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 21, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



సీఎం రేవంత్ రెడ్డిపై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన వాఖ్యాలపై పై పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ లో పార్టీలో ప్రజా స్వామ్యం ఎక్కువైందన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మీడియాతో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టిలో అంతర్గతంగా రాజగోపాల్ రెడ్డి, అనిరుద్ రెడ్డి లు చేసిన వ్యాఖ్యలను ఏ.ఐ.సీసీ పరిశీలన చేస్తుంది అన్నారు. దానిపై పార్టి క్రమ శిక్షణ సంఘం చర్యల అంశం పై ఏ.ఐ. సి.సి స్పందిస్తుంది అని తెలిపారు. సరైన సమయంలో నిర్ణయం ఉంటుంది అన్నారు. మాజీ మంత్రి కొండా సురేఖ విషయంలో మొదటి సారి చర్యలు తీసుకోలేదు. రెండు మూడు సార్లు పరిశీలించి ఏ. ఐ.సీసీ చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. ఏపీ జల దోపిడి ఆరోపణల పై టిపీసీసీ చీఫ్ మాట్లాడుతూ నీటి వాటా విషయంలో ఒక్క బొట్టు ను వదులుకోము, నీటి జలాల పై రాజీ పడే ప్రసక్తే లేదు, తెలంగాణ ప్రజలకు నమ్మక ద్రోహం చేసే అవసరం లేదు అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాందిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రేసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణల పై మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు.ఫార్ములా ఈ కారు రేసు, కాళేశ్వరం దోపిడి, భూ కుంభ కోణాల కు పాల్పడి అడ్డంగా దొరికిన అవినీతి పరుల మాట్లాడేది అన్నారు. ఢిల్లీకి మూటలు పంపాల్సిన అవసరం లేదు, రాహుల్ గాంధీ సంపన్నుల కుటుంబం లో పుట్టారు అని గుర్తు చేశారు.రాహుల్ గాంధీ పై విమర్శణలు చేసే ముందు ఒక సారి ఆయన త్యాగం తెలుసుకో అని కేటిఆర్ కు హితువు పలికారు. అతిత్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. జిల్లా నగర కాంగ్రెస్ అధ్యక్షులుయ నగేష్ రెడ్డి, బోబ్బిలి రామక్రిష్ణ, శేఖర్ గౌడ్, పంచరెడ్డి చరణ్ తధితరులు పాల్గొని రాబోయే రోజుల్లో ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు.

మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ లేబర్ సెల్ కో కన్వీనర్ గా కరపూరి నరేష్ కుమార్





బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 21 (మన మీ వార్త)

భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా లేబర్ సెల్ కో కన్వీనర్ గా న్యాయవాది కరపూరి నరేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర లేబర్ సెల్ కన్వీనర్ అందె శ్రీనివాస్ చేతుల మీదుగా శనివారం రోజున ఆయన నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా న్యాయవాది నరేష్ కుమార్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి మేడ్చల్ రూరల్ జిల్లా లేబర్ సెల్ కో కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర లేబర్ సెల్ కన్వీనర్ అందె శ్రీనివాస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లేబర్ సెల్ ను మరింత బలోపేతం చేయడంతో పాటు,కార్మికుల సంక్షేమం కోసం మరియు బీజేపీ పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ దాసరి మహేష్ యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రాంపల్లి యాదగిరి, బోడుప్పల్ డివిజన్ కో కన్వీనర్ దుర్గా ప్రసాద్, సీనియర్ కార్యకర్తలు వనం అంబాదాస్, గన్నోజు శ్యామ్ పాల్గొన్నారు.

ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

నవంబర్ 21 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి



వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన మా ఊరి సత్తయ్య అనారోగ్యానికి గురికావడంతో మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల రూపాయల ప్రభుత్వ ఎల్ఓసిని శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి సత్తయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య అనారోగ్యానికి గురైన నిరుపేదలకు ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిస్తున్న ఎల్ ఓ సి ఎంతో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రమేష్ గుప్తా శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు

నవంబర్,22,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



హనంకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ మాదారం కాలనీ అంబేద్కర్ భవన్ యందు 10వ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించి అర్హులైన వారికి దరఖాస్తు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్ , 11వ వార్డు కౌన్సిలర్ గూడెల్లి సదన్ కుమార్ గ, తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య సభ విజయవంతం చేయాలి

నవంబర్. 22.11.2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



(ఆదివారం) రోజున సాయంత్రం 04:00 గంటలకు హనుమకొండ పట్టణంలోని కే డి సి కళాశాల గ్రౌండ్స్ లో జనచైతన్య సభ ఏర్పాటుచేయడం జరిగింది.

ఈ సభకు ముఖ్య అతిథులుగా భారత రాష్ట్ర సమితి (బి .ఆర్ .ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవనీయులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) హాజరుకానున్నారు.

కావున లిగ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15,16,17 డివిజన్లు,పరకాల మున్సిపాలిటీ,పరకాల, నడికుడ,ఆత్మకూరు,దామెర, గీసుగొండ,సంగెం మండలాల పరిధిలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,మాజీ సొసైటీ,మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయగలరు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ



నవంబర్22,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాల పట్టణ వాస్తవ్యులు రిటైర్డ్ టీచర్ బోయిని విజయ్ కుమార్-సరిత దంపతుల కుమార్తె వైష్ణవి-ప్రశాంత్ గార్ల వివాహం పరకాల లోని జి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ , మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకు రాజు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీరాం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం పరిమళించే వేళ పిల్లల ఆపన్నహస్తం



నిర్మల్ జిల్లా,ఖానాపూర్, నవంబర్ 21 (మీ వార్త):

మండలంలోని రాజుర గ్రామంలో రవి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అనాథ వృద్ధాశ్రమం కోసం 10,923 రూపాయలు సమకూర్చి ఇవ్వడం జరిగింది. ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ మనసుంటే మార్గం ఉంటుంది, ఆ మనసు చిన్న పిల్లలదైతే, అందులో స్వార్థం లేని స్వచ్ఛమైన ప్రేమ ఉంటుంది. నేటి కాలంలో తోబుట్టువులే తల్లిదండ్రులను భారంగా భావించి వృద్ధాశ్రమాలలో వదిలేస్తున్న పరిస్థితులు మనం చూస్తున్నాం. కన్న బిడ్డల ప్రేమకు దూరమై, ఆదరణ కోసం ఎదురుచూస్తున్న ఆ పండు టాకులకు నేడు ఈ చిన్నారులు తమ చిట్టి చేతులతో అండగా నిలిచారు. తమ చిన్న చిన్న అవసరాలను, కోరికలను పక్కనపెట్టి తమ పాకెట్ మనీని, దాచుకున్న డబ్బులను ఒక దగ్గర చేర్చి ఆ అనాథ వృద్ధాశ్రమం కోసం అక్షరాల 10వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయలు సమకూర్చారు. ఇది కేవలం 10000 రూపాయలు మాత్రమే కాదు ఇది ఆ చిన్నారుల మంచి మనసుకు నిదర్శనం. పెద్దవారిపట్ల వారికి ఉన్న గౌరవానికి ప్రతిరూపం, సమాజానికి వారు ఇస్తున్న ఒక గొప్ప సందేశం, వయస్సు లో చిన్న వారైనా ఆలోచనలో ఎంతో ఎత్తుకు ఎదిగిన ఈ పిల్లలకు వీరిలో ఇంతటి మంచి సంస్కారాన్ని నింపిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చామన్ పల్లి గ్రామంలో పెన్షన్ మంజూరి పత్రాలు పంపిణీ

- సర్పంచ్ అయిట్ల లక్ష్మీ సుదర్శన్



లక్ష్మణ్ చందా, నవంబర్ 21 (మీ వార్త):

మండలంలోని చామన్ పల్లి గ్రామంలో ప్రభుత్వం కొత్త పెన్షన్లను మంజూరు చేసిన పత్రాలను లక్ష్మణ్ చందా మండలం చామన్ పల్లి గ్రామంలో సర్పంచ్ అయిట్ల లక్ష్మీ సుదర్శన్ శనివారం రోజున అందజేశారు.వికలాంగులు 7,వితంతులు8, ఒంటరి 1 మహిళతో పాటు రానున్న రోజుల్లో వృద్ధాప్య పింఛన్లు కూడా మంజూరు అవుతాయని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా ఉన్నందున ప్రజలంతా ప్రభుత్వానికి మద్దతుగా భవిష్యత్తులో మెలగాలని లక్ష్మీ సుదర్శన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి, కార్యదర్శి గంగాసాగర్, లబ్ధిదారులు,పలువురు పాల్గొన్నారు.

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ--2026లో భాగంగా అర్హులైన ఓటర్ల పేర్లు పొరపాటున ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ ఓటర్లు (ఏఎస్‌డీడి) జాబితాపై క్షేత్రస్థాయిలో సమగ్ర పునఃపరిశీలన



మన మీ వార్త నవంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి డా సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ ఓటర్లు జాభితాపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి డాక్టర్ సుదర్శన్ రెడ్డి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాలు ఏఈఆర్ఓ, ఈఆర్ఓ, జిల్లా కలెక్టరేట్ లో ఏఎస్‌డీడి జాబితాలను ఓటర్లకు అందుబాటులో ప్రదర్శించాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు కూడా అందజేయాలని పేర్కొన్నారు. గణన పత్రాల పంపిణీ, స్వీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే ఫారం--6 ద్వారా దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు తిరిగి కొత్తగా గణన పత్రాలు అందించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ 2026లో పారదర్శకత పాటిస్తూ, అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు పరిరక్షించేలా ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాలు నిర్వహించడమైనదని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు వైవి గణేష్, డియార్వో విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి,వరంగల్ ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారిని ఫణి కుమార్, సంబధిత సెక్షన్ సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించిన వాటర్ వర్క్స్ జీఎం

సంతోష్‌కు కృతజ్ఞతలు తెలిపిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

- బీరప్పగడ్డ శ్రీనగర్ కాలనీలో కలుషిత నీటి సమస్య పరిష్కారం
- కొత్త వాల్వులు, పైప్‌లైన్ ఏర్పాటు

బీరప్ప గడ్డ, నవంబర్ 21 (మన మీ వార్త):

ఉమ్మడి చిలకనగర్ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ శ్రీనగర్ కాలనీలో కలుషిత నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న 1, 2, 3వ వీధుల ప్రజలకు ఉపశమనం కలిగేలా అధికారులు చర్యలు చేపట్టారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యను వెంటనే పరిష్కరించిన వాటర్ వర్క్స్ జీఎం సంతోష్, మేనేజర్ కిష్టయ్యలకు మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.శ్రీనగర్ కాలనీలోని 1, 2, 3వ వీధుల్లో చాలా రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ



సమస్యను కాలనీ అధ్యక్షుడు ఓం ప్రకాష్, వీధుల ప్రజలు మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె వాటర్ వర్క్స్ జీఎం సంతోష్‌ను సంప్రదించి, కలుషిత నీరు సరఫరా అవుతున్న ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ప్రజల సమస్యపై తక్షణమే స్పందించిన జీఎం సంతోష్, మేనేజర్ కిష్టయ్య సంబంధిత సిబ్బందితో కొత్త వాల్వులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన పైప్‌లైన్ మార్పులు, మరమ్మతులు చేయించి కలుషిత నీటి సమస్యను పరిష్కరించారు. సత్వర చర్యలు తీసుకొని ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందేలా కృషి చేసిన అధికారులకు బన్నాల గీత ప్రవీణ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, శ్రీనగర్ కాలనీ అధ్యక్షుడు ఓం ప్రకాష్, సభ్యులు ప్రభాకర్ రెడ్డి, అంజన్న, ఉపేందర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, వాటర్ వర్క్స్ సిబ్బంది శేఖర్, లైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో యలమంచి ఉదయ్ కిరణ్

ఆధ్వర్యంలో 9వ ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

- 400 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు.. సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతున్న యువ నాయకుడు

మియాపూర్ నవంబర్ 21 మన మీ వార్త ప్రతినిధి హేమాప్రియ

మియాపూర్: ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. మియాపూర్‌లోని ఆరోబిందో కాలనీ పరిధిలో ఉన్న మొండో స్కోలరిస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సహకారంతో, ఆరోబిందో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు.

ఈ వైద్య శిబిరానికి 400 మందికి పైగా ప్రజలు హాజరై ఉచిత వైద్య సేవలు పొందారు. నిపుణులైన వైద్యులతో సంప్రదింపులు, వైద్య పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీతో పాటు ఆరోగ్యంపై తగిన సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచిత రవాణా సౌకర్యాన్ని కూడా కల్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ వి. జగదీశ్వర్ గౌడ్, మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సీఈఓ విద్యా హాజరై వైద్య శిబిరాన్ని సందర్శించారు.



ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించే ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. యలమంచి ఉదయ్ కిరణ్ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

గతంలో నిర్వహించిన వైద్య శిబిరాల ద్వారా పలువురు లబ్ధిదారులు మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు, కంటి ఆపరేషన్లు, ఎంఆర్ఐ, సీటీ స్కాన్లు తదితర వైద్య సేవలు పొందారు. అవసరమైన వారికి ఉచిత చికిత్సలతో పాటు ఆసుపత్రికి వెళ్లేందుకు రవాణా సౌకర్యం కల్పించడం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని లబ్ధిదారులు తెలిపారు.

యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వైద్య శిబిరాలు, కంటి పరీక్షలు, మందుల పంపిణీ, పేద విద్యార్థులకు విద్యా సహాయం, వృద్ధులకు పండ్ల పంపిణీ, అన్నదానం, దివ్యాంగులకు సహాయం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులోనూ విద్య, వైద్యం, మహిళా సాధికారత, యువత అభివృద్ధి, సామాజిక సంక్షేమ రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.

కార్యక్రమ విజయానికి సహకరించిన మమతా హాస్పిటల్ యాజమాన్యం, వైద్య బృందం, మొండో స్కోలరిస్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం, ఆరోబిందో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, కాలనీ వాసులకు యలమంచి ఉదయ్ కిరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

"మానవ సేవే మాధవ సేవ" అనే స్ఫూర్తితో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని యలమంచి ఉదయ్ కిరణ్ స్పష్టం చేశారు.

మత్స్యరంగంలో గంగపుత్రులకు ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలి

- మహిళలు, యువతకు మత్స్యరంగం, ఆక్వా కల్చర్‌లో ఉపాధి కల్పిస్తే గంగపుత్రుల అభ్యున్నతికి దోహదం
- ఘనంగా కాపర్తి కృష్ణ వర్ధంతి, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

రామంతాపూర్, నవంబర్ 21 (మన మీ వార్త):

మత్స్యరంగం, ఆక్వా కల్చర్ రంగాల్లో గంగపుత్రుల మహిళలు, యువతకు ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా సాధికారత సాధించేలా ప్రభుత్వం, సంబంధిత సంస్థలు ప్రోత్సహించాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దీటి మల్లయ్య కోరారు. ప్రజలకు అవగాహన కల్పించి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను మెరుగుపరిస్తే గంగపుత్రుల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేయవచ్చని ఆయన పేర్కొన్నారు.రామంతాపూర్‌లో తెలంగాణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, స్వర్గీయ కాపర్తి కృష్ణ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీటి మల్లయ్య మాట్లాడుతూ మత్స్యరంగంలో ఆధునిక పద్ధతులు, ఆక్వా కల్చర్, స్వయం ఉపాధి కార్యక్రమాలపై యువతకు శిక్షణ అందించడంతో పాటు మహిళలకు





ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. తద్వారా గంగపుత్ర కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్‌లో నిర్మిస్తున్న గంగపుత్ర ఆత్మభవనంలోని ఒక భవన విభాగానికి స్వర్గీయ కాపర్తి కృష్ణ పేరు పెట్టాలని ప్రతిపాదించారు. గంగపుత్ర సంఘం అభివృద్ధికి, సామాజిక కార్యక్రమాలకు ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు పూస రాజు, గౌరవ అతిథులుగా అడిషనల్ డీసీపీ జె. నర్సయ్య, కస్టమ్స్ అండ్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ జి.కె. సత్యనారాయణ, టీఎన్జీవో హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీకాంత్, తెలంగాణ గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి శీలం రాజ్ కుమార్, కె. కృష్ణ, మహిళా అధ్యక్షురాలు ఏ.కె. స్వరూప, ఉపాధ్యక్షుడు కాపర్తి మోహన్ కృష్ణ, అధికార ప్రతినిధి పాక మధుసూదన్, కార్యదర్శి ఏ. అశోక్, ఇటికెల సతీష్, టీఎస్‌జీయూఏసీ కన్వీనర్ కైరంకొండ యాదగిరి, రామంతాపూర్ గంగపుత్ర సంఘం ప్రతినిధులు పూస సత్తయ్య, సత్యనారాయణ, కిష్టయ్య తదితర సంఘం సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కల్వకుంట్ల కవితతో చౌల హరిబాబు మర్యాదపూర్వక భేటీ

- తెలంగాణ భవిష్యత్తు రాజకీయాలు, ప్రజా సమస్యలు, యువతకు రాజకీయ అవకాశాలపై చర్చ

హైదరాబాద్, నవంబర్ 21 (మన మీ వార్త):

తెలంగాణ రక్షణ సేన (TRS) వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను శ్రీ స్వర్ణ హరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చౌల హరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తు రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, యువతకు రాజకీయాల్లో అవకాశాలు, ప్రజలకు అందించాల్సిన సేవా కార్యక్రమాలపై ఇరువురి మధ్య విస్తృతంగా చర్చ జరిగింది.

సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువవుతున్న చౌల హరిబాబు, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయాలనే సంకల్పాన్ని, ప్రజలకు మరింత సేవ చేయాలనే



ఆలోచనలను ఈ సందర్భంగా వివరించారు. ప్రజా సేవతో పాటు రాజకీయ రంగంలోనూ ప్రజల అభిప్రాయాలకు, స్థానిక సమస్యలకు, అభివృద్ధి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని చర్చించారు.

తెలంగాణలో మారుతున్న రాజకీయ పరిస్థితులు, ప్రజల ఆకాంక్షలు, యువత రాజకీయ భాగస్వామ్యం, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణ వంటి అంశాలపై ఈ భేటీలో అభిప్రాయాలు పంచుకున్నారు.



ఈ కార్యక్రమంలో ఉప్పల్ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి శ్రవణ్, నల్ల రాధాకృష్ణ, కొమ్మగల్ల వెంకటేశ్వర్లు, జంగం అశోక్, కల్వ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఈ మర్యాదపూర్వక భేటీ భవిష్యత్తులో ప్రజా సేవా కార్యక్రమాలు, స్థానిక సమస్యలపై చర్చలు, రాజకీయ పరిణామాలకు సంబంధించి మరిన్ని కార్యాచరణలకు వేదికగా నిలిచింది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నీటి సంరక్షణ పై ప్రతిజ్ఞ

బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 21 (మన మీ వార్త)



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున మన జీవనాధారం ప్రకృతి ప్రసాదించిన నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని స్కూల్ పిల్లలతో మీకు తెలిసిన వారికి నీటిని సంరక్షించాలని మీ ఇంటి పరిసరాల లో ఇంకుడు గుంతలను, కులాయిల నీరు ని పొదుపుగా జాగ్రత్తలు పాటించాలని ఉపాధ్యాయులు సూచించారు. ప్రతిరోజు ప్రార్థన సమయంలో నీటి వృథాను అరికట్టే మార్గాలను వివరిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ తెలిపారు. చిన్నతనం నుంచి పొదుపు అలవాటు నేర్పడం అవసరమని ఆయన పేర్కొన్నారు.

హనుమాన్ నగర్‌లో రూ.42 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

- నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని సూచించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేడల మల్లికార్జున్ గౌడ్

నాచారం, నవంబర్ 21 (మన మీ వార్త):



ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో నాచారం 21వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలో సుమారు రూ.42 లక్షల వ్యయంతో చేపడుతున్న రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను బీఆర్ఎస్ సీనియర్



నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్ స్వయంగా పరిశీలించారు.కాలనీ సభ్యులు, స్థానిక స్నేహితుల సహకారంతో చేపడుతున్న రోడ్డు పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీలో పర్యటిస్తూ స్థానికులతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. రహదారి అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తిచేసి ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రోడ్డు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి సహకరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి



ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ముందుకు వచ్చి సహకరిస్తున్న కాలనీ సభ్యులు, మిత్రులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు టేకులపల్లి రామచందర్, ఉప్పల సంతోష్ గౌడ్, రాజు గౌడ్, మొయిజ్, దానం రమేష్, జహంగీర్, తండా ఈశ్వర్ గౌడ్, గొల్లూరి ప్రభాకర్, కాసుల అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబం రూ.5 లక్షల బీమా భరోసాను సద్వినియోగం చేసుకోవాలి

- సోమవారం (నవంబర్ 23) నుంచి అన్ని డివిజన్లలో నమోదు ప్రారంభం

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న





మన మీ వార్త నవంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధికారులకు సూచించారు.

అర్హులైన వారెవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శనివారం వరంగల్‌లోని ఉర్సు కరీమాబాద్ 40వ డివిజన్ కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాన్ని కమిషనర్ సందర్శించి, లబ్ధిదారుల వివరాల నమోదు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ పరిధిలోని కొన్ని డివిజన్లలో శనివారం నుంచే నమోదు ప్రారంభించామని, సోమవారం (నవంబర్ 23) నుంచి అన్ని డివిజన్లలోని సంబంధిత కేంద్రాల్లో ఈ ప్రక్రియ అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు.

18 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగిన తెల్ల రేషన్ కార్డు దారులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే రూ.5 లక్షల బీమా రక్షణ వర్తిస్తుందని స్పష్టం చేశారు. అర్హత కలిగిన వారు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలను తీసుకుని సంబంధిత డివిజన్ నమోదు కేంద్రాల్లో వివరాలు సమర్పించాలని సూచించారు. కుటుంబానికి ఆర్థిక ఆధారమైన వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని, బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని కమిషనర్ వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో నమోదు చేసుకుని ప్రభుత్వ భరోసాను పొందాలని కోరారు. ఈ పరిశీలనలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

జీవిత బీమాపై గ్రామంలో అవగాహన కార్యక్రమాలు

- పేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవంబర్ 22,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



భూపాలపల్లి నియోజకవర్గంలోని గోరుకొత్తపల్లి మండలంలో పలు గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అవగాహన కార్యక్రమాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని గ్రామ ప్రజలకు పథకం ఉద్దేశం, ప్రయోజనాలు, దరఖాస్తు చేసుకునే విధానం, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై వివరించారు.

గోరి కొత్తపల్లి మండలంలోని చెన్నాపూర్, దామరించ పల్లె గ్రామం, చిన్నకోడపాక గ్రామం, బాలయ్యపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తికి అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ పథకం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, మహిళల ఆర్థిక భద్రత, రైతుల సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తోందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే ఉద్దేశంతో గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ప్రజలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన వివరాలను తెలుసుకొని, అవసరమైన పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో అధికారులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భూపాలపల్లి మార్కెట్ చైర్మన్, మాజీ సర్పంచ్ కుమారస్వామి గోరికోతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,యువ నాయకులు, గ్రామస్థులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

- జిల్లాస్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలలో విజేతలకు ప్రశంసాపత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- రాష్ట్రస్థాయి పోటీలకు ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపిక

మన మీ వార్త నవంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





విద్యార్థుల్లో ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య విలువలు, పౌర బాధ్యతలపై అవగాహన పెంపొందించేందుకు జిల్లాస్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.భారత ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్ హాలులో జిల్లాస్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించనైది. పాఠశాల, నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, పర్వతగిరి, జీహెచ్ఎస్ కృష్ణకాలనీ, జీహెచ్ఎస్ చార్బోలికి తదితర పాఠశాల నుండి వ్యాసరచన పోటీలలో25 మంది పిల్లలు

క్విజ్ పోటీల్లో 21 పిల్లలు పాల్గొనగా వారిలో మొదటి,ద్వితీయ బహుమతులు సాధించిన పిల్లల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు.

జిల్లాస్థాయిలో మొదటి పది స్థానాల్లో నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ఎన్నికల వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, పౌర చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు.

జిల్లాస్థాయిలో విజయం సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు గణేష్, కిషోర్ కుమార్ నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా నోడల్ అధికారి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), నర్సంపేట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం

- అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా రక్షణ అందించడమే ప్రభుత్వ సంకల్పం

- పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త నవంబర్21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు.

నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట మండలం రామారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం జరిగిందన్నారు.

కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తికి అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా జీవిత బీమా ద్వారా భద్రత కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని వివరించారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని, మహిళా సంక్షేమం, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

నర్సంపేట జిల్లాలో శనివారం ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం నమోదు కేంద్రాలను ప్రారంభించి లబ్ధిదారుల దరఖాస్తులను ఆన్లైన్లో ఎంట్రీ చేయడం జరిగిందని,

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన కుటుంబాలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

ప్రతి గ్రామ పంచాయతీ, పట్టణ వార్డులో నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఒక సంపాదించే వ్యక్తిని గుర్తించి నమోదు చేయాలన్నారులి

18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులు గా గుర్తించాలన్నారులి

నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలిలి

ఆధార్, రేషన్ కార్డు, మొబైల్ నంబర్ వివరాలను సరిచూసుకోవాలి

నామినీ వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి

వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సహాయం అందించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో డిపివో కల్పన , జడ్పీ సీఈవో వసంత ఆర్డీవో ఉమారాణి , ఎంపీడీవో శ్రీనివాస్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య చికిత్సకు 1.15 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషితో రామంతాపూర్ వాసికి ఆర్థిక సహాయం



రామంతాపూర్, నవంబర్ 21 (మన మీ వార్త): ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషితో రామంతాపూర్ శాంతినగర్‌కు చెందిన పందిరి శ్రీనివాస్ రెడ్డి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.1,15,000 ఆర్థిక సహాయం మంజూరైంది.అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ రెడ్డికి అంబిలికల్ హెర్నియోప్లాస్టీ శస్త్రచికిత్స చేయించుకునేందుకు ఆర్థిక సహాయం అవసరమైంది. దీంతో ఆయన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆశ్రయించగా, బాధితుడి పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.ఎమ్మెల్యే సిఫార్సు మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,15,000 మంజూరు చేస్తూ 2026 నవంబర్ 19న హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) జారీ చేశారు.మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని రామంతాపూర్ డివిజన్ సీనియర్ నాయకుడు బోసాని పవన్ కుమార్ బాధిత కుటుంబానికి అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

హనుమకొండ వివిధ అభివృద్ధి పనుల వేగవంతానికి చర్యలు చేపట్టాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి

మన మీ వార్త నవంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





హనుమకొండ కుడా కార్యాలయంలో కుడా పరిధిలోని వివిధ అభివృద్ధి అంశాలు, పనుల పురోగతిపై కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో ఎంపీ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమావేశం వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి అన్నారు.

శనివారం హనుమకొండ కుడా కార్యాలయంలో కుడా పరిధిలోని వివిధ అభివృద్ధి అంశాలు, పనుల పురోగతిపై కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి అధ్యక్షతన పురావస్తు, కుడా అధికారులతో ఎంపీ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా కుడా పరిధిలోని అభివృద్ధి పనులు, భూసేకరణ ప్రక్రియ పురోగతి పై ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.

ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..ఖిలా వరంగల్ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేచర్యలను వేగవంతం చేయాలన్నారు. ఖిలా వరంగల్ ప్రాంతంను అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని, పర్యాటకంగా వరంగల్ కు మరింత పేరొస్తుందన్నారు. చారిత్రక వరంగల్ పరిధిలోని పురాతన దేవాలయాల అభివృద్ధికి కావాల్సిన చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ సంస్కృతి, గొప్పధనం చాటిచెప్పేందుకు పురావస్తు శాఖ మరింత కృషి చేయాలన్నారు.

ఈ సందర్భంగా కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఖిలా వరంగల్ అభివృద్ధికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులను వేగవంతం చేయాలన్నారు. ఇందుకు పురావస్తు శాఖ నుండి అనుమతుల మంజూరు త్వరగా జరగాలన్నారు.

ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. ఖిలా వరంగల్ లో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు, అనుమతులు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పురావస్తు శాఖ అధికారులకు సూచించారు. ఖిలా వరంగల్ రాతి కోట పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని పురావస్తు శాఖ అధికారులకు సూచించారు.

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఖిలా వరంగల్ కోట పరిధిలో కాకతీయ కాలం నాటి ఆలయాలు ఉన్నాయని, వాటిని అందుబాటులోకి తీసుకురావాలని పురావస్తు అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో వరంగల్ డీఆర్వో విజయలక్ష్మి, కుడా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాభాయి, సీపీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, పురావస్తు శాఖ డీఈ కృష్ణ చైతన్య, లియో ప్రాజెక్ట్ ప్రతినిధి ఆనంద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బడా రామ్ మఠ్ భూముల్లో బస్ డిపో నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రైతుల ధర్నా

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 21, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యాల్ కల్ రోడ్డులో ఉన్న బడా రామ్ మఠ్ కు చెందిన సాగులో ఉన్న వ్యవసాయ భూముల్లో బస్ డిపో నిర్మాణానికి ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు వేయడాన్ని నిరసిస్తూ, బడా రామ్ మఠ్ కౌలు రైతుల ఆధ్వర్యంలో శనివారం ధర్నా చౌక్ వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల కన్వీనర్ ఆకుల పాపయ్య, కో-కన్వీనర్ ముత్యాల నర్సారెడ్డి, లింగం తదితరులు మాట్లాడుతూ "గత 140 సంవత్సరాలకు పైగా మఠానికి ఎకరానికి 5 వేల రూపాయలు కౌలు చెల్లిస్తూ తాము ఈ భూములను సాగు చేసుకుంటున్నామన్నారు. ఎస్సీ, బీసీ, ఇతర కులాలకు చెందిన భూమిలేని రైతులందరూ ఈ భూములపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామన్నారు. బడా రామ్ మఠ్ వ్యవసాయ భూముల్లో దేవాదాయ శాఖ పెత్తందారీ దౌర్జన్యం నశించాలని, రెవెన్యూ శాఖ ఏకపక్ష నిర్ణయాలు సరికాదని, బడా రామ్ మఠ్ వ్యవసాయ భూముల్లో ఆర్టీసీ అక్రమ కబ్జా నశించాలని, నాగారం ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆర్టీసీ బస్సుకి కేటాయించాలని, న్యాల్ కల్ రోడ్డులో తీవ్రమైన ట్రాఫిక్ ఏర్పడుతున్నందున మరో బస్ డిపోను నాగారం ప్రాంతానికి మార్చాలని, పంట పండించే వ్యవసాయ భూములను గుంజుకోవద్దని రైతులు డిమాండ్ చేశారు. "బడా రామ్ మఠ్ భూములపై రామ్ మఠానికే అధికారం ఉందని, దేవాదాయ శాఖ పెత్తనం వద్దని రైతులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, ముత్యాల నర్సారెడ్డి, అంబదాస్, ఆకుల శ్రీనివాస్, రవి, శ్రీను , లావణ్య, లక్ష్మి, గంగమణి,రావు, లింగం, శివ, కిరణ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పోషణ కిట్ల పంపిణీ వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన

మన మీ వార్త నవంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





కార్యక్రమంలో భాగంగా, నిక్షయ్ పోషణ్ అభియాన్ (చీఅఎంఫ్ఝుఎ్రాశీంఫ్ఝుఅ ూఎఫ్ఝఅఝుఅ) ద్వారా 60 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషణ కిట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, వైద్యులు, ప్రోగ్రాం అధికారులు, వైద్య సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది సహకారంతో పోషణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి. రాజారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ అరుణ్ జోషి, ప్రోగ్రాం అధికారి (చీజూ), పి. రవీందర్, ప్రోగ్రాం అధికారి (ూూవీ), డాక్టర్ మానస శ్యామల డి. ఎన్.ఎం.ఓ, డాక్టర్ అమితా అల్గోజు, జూ×, డాక్టర్ నరేష్, డాక్టర్ సృజన (సన్ షైన్ హాస్పిటల్), డాక్టర్ వేద కిరణ్, డాక్టర్ శ్రవణ్ , డా.యశస్విని తదితరులు ఆర్థిక సహకారం అందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారు మాట్లాడుతూ, క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స సమయంలో శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా శరీరానికి బలం చేకూరి వ్యాధి నుండి కోలుకోవడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. ఆకుకూరలు, గుడ్లు, పప్పు దినుసులు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తమ ఆర్థిక స్థోమతకు అనుగుణంగా నిత్యాహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, క్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, వైద్యుల సూచన మేరకు మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలని, చికిత్స మధ్యలో మందులు ఆపకుండా పూర్తి కోర్సు కొనసాగించాలని తెలిపారు. క్రమం తప్పకుండా ఫాలోఅప్ పరీక్షలు చేయించుకుంటూ వైద్య సిబ్బంది సూచనలను పాటించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి, డిప్యూటీ ణవీనూ డాక్టర్ ఐ. ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాజిదా, డాక్టర్ ఇక్తిదార్ అహ్మద్, డాక్టర్ అరుణ్ జోషి, డాక్టర్ మానస శ్యామల, డిప్యూటీ డెమో ఎస్. వెంకటేశ్వర్లు, క్షయ వ్యాధి నివారణ విభాగ సిబ్బంది, ఇతర వైద్య అధికారులు, ప్రోగ్రాం అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అరుణాచలేశ్వర శివలింగ ప్రతిష్ఠాపన

ఖానాపురం, నవంబర్ 21 (మీవార్త ప్రతినిధి) :



ఖానాపురం మండల కేంద్రంలోని నంద్యాల రమాదేవి భద్రారెడ్డి నివాస సమీపంలో అరుణాచలేశ్వర శివలింగం, గణపతి, నవగ్రహ విగ్రహాలు, యంత్ర ప్రతిష్ఠాపన మహోత్సవం శనివారం తెల్లవారుజామున బ్రహ్మముహూర్తంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనీవినీ ఎరుగని రీతిలో సాగిన ఈ ఆధ్యాత్మిక వేడుకలను వీక్షించేందుకు ఖానాపురం మండలంలోని వివిధ గ్రామాల నుంచి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

బ్రహ్మశ్రీ కారెంపూడి కృష్ణమూర్తి ,తాడూరి నాగరాజుచార్యులు,ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, శ్రీరామ్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు నంద్యాల వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ మహోత్సవ ఏర్పాట్లు ఘనంగా చేపట్టారు.

గత మూడు రోజులుగా యంత్రాలు, విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జలాధివాసం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం వంటి పూజా కార్యక్రమాలతో పాటు వివిధ రకాల హోమాలు, వైదిక క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శనివారం బ్రహ్మముహూర్తంలో అర్చక స్వాముల వేదమంత్రాల మధ్య యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా జరిగింది. ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తులు కనులారా వీక్షిస్తూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం భక్తులు అరుణాచలేశ్వర స్వామి, గణపతి, నవగ్రహ విగ్రహాల వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చక స్వాములు భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ మహోత్సవంలో అర్చక స్వాముల బృందం, మండల ప్రజలు, గ్రామస్థులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనగామ ఈ నెల 22వ తేదీన కలెక్టర్ కప్ ఇండోర్ గేమ్స్ నిర్వహణ

- క్రీడల నిర్వహణకు సకల సదుపాయాల కల్పన

మన మీ వార్త నవంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





జిల్లాలో ఈ నెల 22వ తేదీన కలెక్టర్ కప్ ఇండోర్ గేమ్స్ ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు, ఈ క్రీడా పోటీలను అండర్-14, అండర్-17 విభాగాల్లో చేపట్టనున్నారు. కలెక్టర్ కప్ ఇండోర్ గేమ్స్‌లో చెస్, క్యారమ్స్, బ్యాడ్మింటన్, యోగాసనాలు, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడా పోటీలు సజావుగా, విజయవంతంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగింది.

ఈ నేపథ్యంలో శనివారం, ధర్మకంచ మినీ స్టేడియంలో డీవైఎస్ఓ నరసింహ రావు, విద్యా శాఖ ఏడి శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ క్రీడా పోటీల్లో జిల్లాలో ఇప్పటికే ఎంపికైన క్రీడాకారులు పాల్గొననున్నారు. పోటీలు నిర్వహించే ప్రదేశాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, భోజనం, క్రీడా సామగ్రి, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలు, విద్యుత్ సదుపాయాలు, తదితర ఏర్పాట్లు చేయడం జరిగింది. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది.

క్రీడా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు నగదు బహుమతి కూడా అందజేయనున్నారు. క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కలెక్టర్ కప్ ముఖ్య ఉద్దేశ్యం.

అసంపూర్తిగా ఉన్న సమీకృత పండ్ల మార్కెట్ పనులను తక్షణమే పూర్తి చేయాలి.

-బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్.

- ఔవీజ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నేతలు, పండ్ల మార్కెట్ వ్యాపారులు.

మన మీ వార్త నవంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ సమీపంలో లక్ష్మీపురంలో నిర్మిస్తున్న సమీకృత (ఇంటిగ్రేటెడ్) పండ్ల మార్కెట్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, రైతులకు మరియు వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ కోరారు. శనివారం ఆయన మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ మరియు పండ్ల మార్కెట్ వ్యాపారులతో కలిసి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలోని రైతులు, పండ్ల వ్యాపారుల సౌకర్యార్థం సమీకృత మార్కెట్‌లో భాగంగా పండ్ల మార్కెట్ కోసం 85 గదుల నిర్మాణం చేపట్టారని తెలిపారు. అయితే, సకాలంలో నిధులు విడుదల కాకపోవడం, కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు నిలిచిపోవడం వల్ల ఇప్పటికే పూర్తయిన నిర్మాణాలు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందన్నారు. మరోవైపు సరైన గదులు, కనీస వసతులు లేక పండ్ల వ్యాపారులు, సుదూర ప్రాంతాల నుండి వచ్చే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎండాకాలం, వర్షాకాలంలో సరైన షెడ్లు లేక పండ్లు పాడైపోయి వ్యాపారులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. రైతులు, వ్యాపారుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని కమిషనర్ గారు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేసి అసంపూర్తిగా ఉన్న పనులన్నింటినీ తక్షణమే పూర్తి చేయించాలని కోరారు. అన్ని వసతులతో కూడిన ఈ పండ్ల మార్కెట్‌ను వీలైనంత త్వరగా ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర నాయకులు బైరి మురళీకృష్ణ, పండ్ల మార్కెట్ వ్యాపారస్తులు వెల్ది సాంబయ్య, చెన్నమల్లు యాదవ్, నందప్రియ, అమర్ చందు, సమ్మయ్య, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశాలు పరామర్శల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (21):

శివ్వంపేట మండల పరిధిలో పలు గ్రామాల్లో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమాలు, పరామర్శలకు నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన కుటుంబ సభ్యులను అభినందించి,వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు గురుదేవుల దర్శనం పూర్వజన్మ సుకృతం

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (21):



ఏఎస్ రావు నగర్‌లోని విశ్వరామంలో కార్తీక శుద్ధ ఏకాదశి శుక్రవారం ఉదయం శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి పరమహంస హిమాలయ సంత్ స్వామీజీ, సాక్షాత్తు దత్త స్వరూపులైన శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్‌ను,శ్రీ విశ్వగురు పీఠం పీఠాధిపతులను దర్శించుకుని దివ్య ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా ఇద్దరు మహనీయ గురుదేవుల దర్శన భాగ్యం కలగడం తమకు పూర్వజన్మ సుకృతమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

శ్రీ గురు పీఠం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా విచ్చేసి భక్తులకు ఆశీస్సులు అందించిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ వేదానంద సరస్వతి స్వామీజీ మాట్లాడారు.శ్రీ గురు పీఠంలోని శ్రీ దత్తాత్రేయ పంచాయతనం, గురుపరంపర గురుదేవుల దర్శనం,పంచవటి దర్శనం, షిరిడీ సాయినాథుని దర్శనం తనకు ఎంతో ఆనందానుభూతిని కలిగించాయని తెలిపారు.

ముఖ్యంగా శ్రీ దత్తాత్రేయ పంచాయతనం గురుదేవుల దర్శనం తనకు పదేపదే దృష్టాంతమవుతోందని, ఆధ్యాత్మిక అనుభూతితో త్వరలోనే మరోసారి శ్రీ గురు పీఠాన్ని సందర్శించి గురుదేవుల దర్శనం చేసుకోనున్నట్లు స్వామీజీ వెల్లడించారు.తన రాకకు ఒక రోజు ముందుగానే సమాచారం అందిస్తానని తెలిపారు.ఈ నేపథ్యంలో శ్రీ గురు పీఠాన్ని స్వామీజీ సందర్శించే తేదీ, సమయాన్ని భక్తులందరికీ ఒక రోజు ముందుగా తెలియజేస్తామని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు.ఈ అరుదైన అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకుని హిమాలయ సంత్ శ్రీశ్రీశ్రీ పరమహంస వేదానంద సరస్వతి స్వామీజీ దర్శనం చేసుకుని దివ్య ఆశీస్సులు పొందాలని ట్రస్ట్ చైర్మన్ పెద్ద గౌని శివకుమార్ గౌడ్ కోరారు.

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించాలిఅవగాహన కోసం వంటావార్పు కార్యక్రమం

మీ వార్త నవంబర్ 21 సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట పట్టణానికి బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించాలని, ఈ ప్రాంతాన్ని రైల్వే అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని కోరుతూ ఇంజనీరింగ్ వర్క్ షాప్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.

అసోసియేషన్ అధ్యక్షులు శాంతయ్య గారి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బుల్లెట్ ట్రైన్ల ప్రాధాన్యత, సూర్యాపేటకు రైల్వే కనెక్టివిటీ అవసరం, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

సూర్యాపేట ప్రాంత అభివృద్ధి దృష్ట్యా బుల్లెట్ ట్రైన్ మార్గంలో సూర్యాపేటకు ప్రాధాన్యత కల్పించాలని, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఈ అంశంపై స్పందించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నాయకులు కోరారు ఈ కార్యక్రమం ద్వారా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించాలనే ప్రజల ఆకాంక్షను ప్రభుత్వానికి తెలియజేయడమే ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

మేడ్చల్ కేఎల్ఆర్ వెంచర్లో శివాలయంలో కార్తిక మాసం సందర్భంగా రామతులసి, కృష్ణతులసి, వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెఎల్ఆర్ సతీమణి విజయలక్ష్మి ప్రారంభించారు

మేడ్చల్ నవంబర్ 20 మనమే వార్త ప్రతినిధి.





మేడ్చల్ పురపాలక సంఘం కేఎల్ఆర్ వెంచర్లో ప్రసిద్ధిగాంచిన దేవాలయంలో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సతీమణి విజయలక్ష్మి కార్తీక మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం రామతులసి, కృష్ణతులసి వివాహం ప్రారంభించారు. కేఎల్ఆర్ వెంచర్ స్థాపించిన నుంచి అక్కడ శివాలయంలో ప్రజలు చుట్టుపక్కల వారు వచ్చి కార్తిక దీపాలు వెలిగించి పరమశివుని దర్శించుకుని పక్కన వెలిసిన నాగమ్మను అలాగే ఆంజనేయ దర్శించుకుని కార్తీకమాసం రోజు దీపారాధనతో ఆలయంలో నిత్యం దీపారాధనలో మహిళలు భక్తి శ్రద్ధలతో మేడ్చల్ ప్రాంతంలో అన్ని రాష్ట్రాలవారు ఉండడంతో ఏ రాష్ట్రానికి సంబంధించిన మహిళలు వారి సాంప్రదాయ ప్రకారం కార్తీక మాస పూజలు దీపాలు వెలిగించి పూజ కార్యక్రమాలు పూజారితో అర్చనలు చేయించి మొక్కులు చెల్లించుకుంటారని ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథ్ శర్మ శాస్త్రి తెలిపారు. ప్రతి కుటుంబంలో కార్తీక దీపాలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందమయంతో ఉండాలని అన్ని ప్రాంతాల మహిళా భక్తులు ఉత్సాహంతో శివనామ స్మరణతో ఆరతులు తీసుకొని కళ్యాణ ఉత్సవంలో ఆనందంతో తిలకించారు.

మల్కేపల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- అర్హులైన ప్రతి ఒక్కరూ పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలి: సర్పంచ్ కొట్నాక రఘుపతి

కాసిపేట, నవంబర్ 21:(మన మీ వార్త మండల ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మల్కేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ కొట్నాక రఘుపతి, ఉపసర్పంచ్ జంజిరాల సందీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగి, రేషన్ కార్డు ఉన్నవారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. అర్హులైన గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రొట్టెపల్లి సర్పంచ్ ఆత్రం కళావతి, మల్కేపల్లి గ్రామ కార్యదర్శి జగదీశ్, రొట్టెపల్లి గ్రామ కార్యదర్శి ప్రసాద్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

- సైన్స్ ప్రదర్శనలు భవిష్యత్ ఆవిష్కరణలకు పునాదులు

మన మీ వార్త నవంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

అపజయమే విజయానికి తొలిమెట్టు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి..

:: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్లు ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. పుస్తకాల్లో నేర్చుకున్న విజ్ఞానాన్ని ఆచరణలో పెట్టినప్పుడే నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు.శనివారం మహబూబాబాద్ జిల్లాలోని అనంతారం మోడల్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ,

ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ నమూనాలు, ప్రయోగాత్మక ప్రాజెక్టులను పరిశీలించి వాటి పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల ఆలోచనలకు ప్రోత్సాహం అవసరం

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ప్రతి అంశాన్ని ప్రశ్నించే తత్వంతో పరిశీలిస్తూ కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణల దిశగా ఆలోచనలు సాగించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు.సైన్స్ ద్వారా సమస్యలకు పరిష్కారాలు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, మాట్లాడుతూ నేటి ప్రపంచంలో విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోనూ అపారమైన ప్రతిభ ఉందని, వారికి సరైన అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే అద్భుతమైన ఆవిష్కరణలు చేయగలరని పేర్కొన్నారు.సైన్స్ ఫెయిర్లలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, పరిశోధనా ఆసక్తి, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతాయని తెలిపారు. సమాజంలోని సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు చూపే ప్రాజెక్టులకు విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలుసైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన వినూత్న నమూనాలు, ప్రయోగాత్మక ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్య, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక అవసరాలకు సంబంధించిన అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను నమూనాల రూపంలో ప్రదర్శించారు. ప్రతి ప్రాజెక్టు వెనుక ఉన్న ఆలోచన, దాని ఉపయోగాలను వివరించడంతో అతిథులు విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్ తరాలను నూతన ఆవిష్కరణల వైపు నడిపించడమే ఇలాంటి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ల ప్రధాన ఉద్దేశమని కార్యక్రమం చాటిచెప్పింది. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్, జిల్లా సైన్స్ ఫెయిర్ నోడల్ అధికారి అప్పారావు విద్యాశాఖ అధికారి మందుల శ్రీరాములు ఉన్నత అధికారులు 500 మంది అధికారులు పాల్గొన్నారు.

జిల్లా సాయి సైన్స్ ప్రదర్శనలో జిల్లాలోని అన్ని మండలాల నుంచి సుమారు 384 ప్రదర్శనలు విద్యార్థులతో ప్రదర్శింపబడినవి దానిలో భాగంగా =నాదీఎ విభాగంలో 270

ూమీ=× విభాగంలో 42

×అంజూఅతీవ విభాగంలో 72

ప్రదర్శనలు విద్యార్థులచే ప్రదర్శింపబడినవి. వీటిలో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపిక చేయబడతాయి.

పతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా

- కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి ప్రభుత్వం అండ

- అర్హులైన ప్రతి కుటుంబం బీమా పథకంలో నమోదు చేసుకోవాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

మన మీ వార్త నవంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామంలోని రైతువేదికలో మంత్రి దనసరి అనసూయ సీతక్క ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కుటుంబాన్ని పోషించే వ్యక్తి అకస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఎవరికి ఎప్పుడు ఏ రూపంలో మరణం సంభవిస్తుందో తెలియదని, కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడకుండా రూ.5 లక్షల బీమా భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. సాధారణంగా కొన్ని బీమా పథకాలు ఏడాది లేదా రెండేళ్ల కాలపరిమితికి మాత్రమే వర్తిస్తాయని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం మాత్రం దీర్ఘకాలిక భరోసా కల్పించే ఉద్దేశంతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారిలో ప్రతి కుటుంబం నుంచి ఒకరి పేరును నమోదు చేసుకోవచ్చని, నామినీ వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు. ప్రమాదవశాత్తు లేదా సహజ మరణం ఏదైనా పథకం నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందుతుందని వివరించారు.

ఇప్పటికే ఇతర బీమా పథకాల్లో ఉన్నవారు కూడా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని, ప్రస్తుతం పొందుతున్న బీమా ప్రయోజనాలు యథావిధిగా కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షల బీమా సౌకర్యం ఇప్పటికే ఉందని, ఆ ప్రయోజనాలు కూడా కొనసాగుతాయని తెలిపారు.

ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. గ్రామస్థాయిలోనే నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని, సమయం తెలియలేదనే కారణంతో ఎవరూ పథకానికి దూరం కావద్దన్నారు. మరిన్ని వివరాల కోసం సమీపంలోని ఎంపీడీవో కార్యాలయం, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు.

మహిళలు స్వయం సహాయక సంఘాల్లో చేరి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు. పథకంలో తొలి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను చేపట్టి, నమోదు పత్రాలను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ ములుగు డివిజన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, సీపీఓ, సర్పంచులు , సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల పింఛన్లలో అనర్హులను తొలగించాలి

- పొనుగోడు గ్రామంలో పింఛన్ లబ్ధిదారుల అర్హతలపై సమగ్ర విచారణ చేపట్టాలి -- అర్హులైన పేద గౌడ గీత కార్మికులకు న్యాయం చేయాలి

- సర్దార్ సర్వాయి పాపన్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 21 (మన మీ వార్త):



గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గౌడ గీత కార్మికుల పింఛన్ల పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి, అర్హులైన పేద గీత కార్మికులకు న్యాయం చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.గ్రామంలో అర్హత కలిగిన పేద గౌడ గీత కార్మికులు పలువురు ఉన్నప్పటికీ వారికి పింఛన్లు అందడం లేదని, మరోవైపు ఇతర కులాలకు చెందిన కొందరు వ్యక్తులు గీత కార్మికుల పింఛన్లు పొందుతున్నారనే ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ప్రస్తుతం పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల కుల, వృత్తి ధ్రువీకరణ పత్రాలతో పాటు గీత కార్మికుల సహకార సంఘాల్లో నమోదైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అనర్హులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లు విచారణలో తేలితే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఎక్సైజ్, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

పొనుగోడు గ్రామంలో మొత్తం ఎంతమంది గీత కార్మికులు పింఛన్లు పొందుతున్నారు, వారిలో అర్హులు ఎంతమంది, అనర్హులు ఎంతమంది ఉన్నారనే వివరాలను ప్రభుత్వం పారదర్శకంగా వెల్లడించాలని అన్నారు. పింఛన్లకు అర్హత ఉన్నప్పటికీ లబ్ధి పొందని నిరుపేద గౌడ గీత కార్మికులను గుర్తించి వారికి వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టకపోతే గరిడేపల్లి మండలంలోని గౌడ గీత కార్మికులను సమీకరించి సంబంధిత ఎక్సైజ్ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు చెందిన సర్దార్ సర్వాయి పాపన్న సంఘం ప్రతినిధులు, పొనుగోడు గౌడ సంఘం నాయకులు పాల్గొని అర్హులైన గీత కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

గ్యాస్ సిలిండర్ ప్రమాద బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించాలి!

- ఇద్దరు చిన్న పిల్లలతో నిరాశ్రయులైన శ్రీలత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- బాధితురాలికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి
- వనపర్తి జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి భారతీయ జనతా పార్టీ తిరుపతి నాయక్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో నవంబర్ 21 మీ వార్త

వనపర్తి జిల్లా న్యూస్ : రేవెల్లి మండలం బండరాయిపాకుల గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలడంతో గుడిసె పూర్తిగా కాలిపోయి, ఇద్దరు చిన్న పిల్లలతో నిరాశ్రయులైన పుల్లాసి శ్రీలత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే అండగా నిలవాలని బీజేపీ గిరిజన మోర్చా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్ కోరారు. ప్రమాదంలో గుడిసెతో పాటు ఇంట్లోని వస్తువులు కూడా కాలిపోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ఇలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి భరోసా కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

పునరావాస బాధితులకు శాశ్వత నివాసం కల్పించాలి...

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో పునరావాస సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని తిరుపతి నాయక్ అన్నారు. పునరావాస గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, శాశ్వత గృహాలు, రోడ్లు, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు, అంగన్‌వాడీ వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు.



ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలి...

స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఈ ఘటనపై ప్రత్యేకంగా స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని తిరుపతి నాయక్ విజ్ఞప్తి చేశారు. తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, శ్రీలత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి శాశ్వత నివాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధిత కుటుంబానికి అందించాల్సిన సహాయం...

1. కాలిపోయిన గుడిసెకు, ఇంటి సామగ్రికి తగిన నష్టపరిహారం అందించాలి.
2. శ్రీలత కుటుంబానికి వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.
3. బియ్యం, దుస్తులు, వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు అందించాలి.
4. ఇద్దరు చిన్న పిల్లలకు అవసరమైన సహాయాన్ని అందించాలి.
5. పునరావాస గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, మౌలిక వసతులు లేని కుటుంబాలను గుర్తించి న్యాయం చేయాలి.

పేద కుటుంబాలకు అండగా నిలవాలి...

ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు జరిగినప్పుడు పేద కుటుంబాలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటాయని, అలాంటి సమయాల్లో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు మానవతా దృక్పథంతో స్పందించాలని తిరుపతి నాయక్ అన్నారు.శ్రీలత కుటుంబానికి తక్షణ న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు బీజేపీ గిరిజన మోర్చా కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు...

విద్యార్థిని పాఠశాల నుంచి బయటకు పంపిన ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలి!

- బాధిత విద్యార్థి పవన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి
- ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, బంజారా గిరిజన విద్యార్థి సమైక్య, టీజీవీపీ నాయకుల డిమాండ్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో నవంబర్ 21 మీ వార్త

వనపర్తి జిల్లా న్యూస్ : పాఠశాలలో చదువుకోవాల్సిన విద్యార్థిని ఉపాధ్యాయురాలు వ్యక్తిగత పనిపై బయటకు పంపడంతో రోడ్డు ప్రమాదానికి గురైన ఘటన వనపర్తి జిల్లాలో కలకలం రేపింది. కొత్తకోట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకున్న ఈ ఘటనపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, బంజారా గిరిజన విద్యార్థి సమైక్య, టీజీవీపీ వనపర్తి జిల్లా కమిటీల నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయురాలిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పెరుగు ప్యాకెట్ల కోసం బయటకు వెళ్లి ప్రమాదానికి గురైన విద్యార్థి...

వివరాల్లోకి వెళితే.. ఇటీవల మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో కొత్తకోట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు వసుమతి, విద్యార్థి పవన్ కుమార్‌ను పెరుగు ప్యాకెట్లు తీసుకురావడానికి పాఠశాల బయట ఉన్న కిరాణా దుకాణానికి పంపినట్లు సంఘాల నాయకులు తెలిపారు. పెరుగు ప్యాకెట్లతో తిరిగి వస్తూ రోడ్డు దాటుతున్న సమయంలో అతివేగంగా వచ్చిన బొలెరో వాహనం విద్యార్థిని ఢీకొట్టడంతో కాలికి తీవ్ర గాయాలయ్యాయని, పాదం వద్ద కుట్లు వేయాల్సిన



పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

బాధిత విద్యార్థిని పరామర్శించిన సంఘాల నాయకులు...

ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న ఆయా సంఘాల నాయకులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థి పవన్ కుమార్‌ను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు,చర్యలు తీసుకోవాలని వినతి...

అనంతరం ఈ ఘటనపై ఆయా సంఘాల తరఫున వనపర్తి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌కు అదనపు కలెక్టర్ కీన్యా నాయక్ ద్వారా ఫిర్యాదు చేశారు. పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు వ్యక్తిగత పనుల కోసం బయటకు పంపడం వారి ప్రాణాలకు ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులపై ఉందని



పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా విద్యాశాఖ అధికారులు కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయురాలు వసుమతిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థి పవన్ కుమార్‌కు మెరుగైన వైద్య సహాయం అందించడంతో పాటు కుటుంబానికి తగిన పరిహారం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్‌ను నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్, టీజీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ రవి యాదవ్ తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు...

తొంబరావుపేట లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మన మీ వార్త నవంబర్ 21 మేడిపల్లి

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండలం తోంబర్రావు పేట గ్రామంలో పిఎసిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక రైతు కష్టానికి తగిన గౌరవం, పండించిన పంటకు సరైన మద్దతు ధర లభించినప్పుడే రైతు కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు

ఈ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు తమ ధాన్యాన్ని దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ వినోద్





యాదవ్, పిఎసిసి చైర్మెన్ రాజేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు బద్దం రాజేందర్ రెడ్డి, సిఇఒ బొందయ్య సొసైటీ డైరెక్టర్లు, ఎఇఒ లు ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్థులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ఘనంగా

కొత్తగూడెం నవంబర్ 21 మీ వార్త ఆర్ సి

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను జడ్.పి.హెచ్.ఎస్ కో-ఎడ్యుకేషన్, మణుగూరులో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్.పి.హెచ్.ఎస్ కో-ఎడ్యుకేషన్, మణుగూరు ప్రధానోపాధ్యాయురాలు ఎం. నాగశ్రీ తొలుత చెకుముకి ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పిల్లలలో శాస్త్రీయ ఆలోచనను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు, అనంతరం లయన్స్ క్లబ్, మణుగూరు ప్రెసిడెంట్ దొబ్బల వెంకటప్పయ్య మాట్లాడుతూ చెకుముకిలో వచ్చే ప్రశ్నాపత్రాలు పిల్లలను ఆలోచింపజేసే విధంగా ఉంటాయని అన్నారు, మణుగూరు మండల టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి (పర్యావరణం) డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ మాట్లాడుతూ బట్టీ సంస్కృతిని విడనాడే విధంగా, పిల్లలు సమాధానాలను బట్టీ పట్టకుండా స్వయంగా ఆలోచించి, పరిశీలించి, నిర్ణయం తీసుకునే విధంగా ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని చెప్పారు, జ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి (సైన్స్ అండ్ టెక్నాలజీ) లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ ప్రజల కోసం సైన్సు, ప్రగతి కోసం సైన్స్, శాంతి కోసం సైన్స్, దేశం కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్సు, పర్యావరణం కోసం సైన్స్ అను నినాదంతో పనిచేస్తున్న జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ చెకుముకి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు, అనంతరం జిల్లాస్థాయికి ఎంపికైన జట్లను ప్రకటించారు, ప్రభుత్వ విభాగం నుండి సింగరేణి కాలరీస్ హైస్కూల్ కు చెందిన జి. పావన శరణ్య, ఏ. సంజయ్, బి. మణిరాం, ప్రైవేట్ స్కూల్స్ నుండి ఎక్సలెంట్ హైస్కూల్, బాంబే కాలనీకి చెందిన కె. దీక్షిత్, బి. మణికంఠ, ఎండి. సుహాన తబుస్సుం, ప్రభుత్వ తెలుగు మీడియం విభాగం నుండి జడ్.పి.హెచ్.ఎస్ కు చెందిన వి. రిషిక, జె. పల్లవి, ఎం. లింగయ్య జిల్లాస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు, జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను అతిథులు అభినందించి జిల్లాస్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు, ఈ చెకుముకి కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సోమ నరసయ్యసేవలు మరువలేనివి..



మీ వార్త నవంబర్ 21 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట : పసర కట్టు వైద్యంలో ఎంతో పేరుగాంచిన యలగబోయిన సోమ నరసయ్య సేవలు మరవలేనివని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రం 11వ వార్డు రాయినిగూడెం లో ఆయన నివాసంలో జరిగిన దశదినకర్మ సంతాప సభలో వారు మాట్లాడారు. గత 30 ఏళ్లుగా పేదలకు తక్కువ ఖర్చుతో మెరుగైన సేవలు చేశారని కొనియాడారు. తండ్రి ఆశయ సాధన కోసం కుమారులు ఆయన సేవలను కొనసాగించాలని సూచించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారితో పాటు నాయకులు, బంధుమిత్రులు అనేకమంది వచ్చి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎలుగూరి ఇందిరా వీరయ్య గౌడ్,ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో ఆర్థిక అవగాహన కార్యక్రమం

- బ్యాంకింగ్ సేవలు, బీమా పథకాలు, సైబర్ భద్రతపై అవగాహన

కాసిపేట, నవంబర్ 21:(మన మీ వార్త మండల ప్రతినిధి)



కాసిపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం ఆర్థిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ జగదీశ్, వీడ్స్ సంస్థ కౌన్సిలర్లు రాహుల్, రాజ్‌కుమార్, తిరుపతి పాల్గొని గ్రామస్తులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా పొదుపు ఖాతాలు, స్థిర నిక్షేపాలు, బంగారు రుణాలు, బ్యాంకులో అందుబాటులో ఉన్న వివిధ బీమా పథకాల గురించి వివరించారు. అటల్ పెన్షన్ యోజన, బాలికల భవిష్యత్తుకు భరోసానిచ్చే సుకన్య సమృద్ధి యోజన పథకాల ప్రాముఖ్యతను తెలియజేశారు. అదేవిధంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత లింకులు, అనుమానాస్పద ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ స్వయం సహాయక సంఘాల మహిళలు, సీసీ శారద, వీవోఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో రాపిడోకు హైకోర్టు షాక్.. పిలియన్ రైడర్ భద్రతపై కీలక పిటిషన్

- డ్రైవర్‌కే హెల్మెట్.. ప్రయాణికుడికి ఎందుకు లేదు

మీ వార్త ప్రతినిధి



హైదరాబాద్ నగరంలో రాపిడో బైక్ టాక్సీ సేవల ద్వారా ప్రయాణిస్తున్న వారి భద్రతపై కీలక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బైక్ నడిపే డ్రైవర్‌కు హెల్మెట్ అందిస్తున్న సంస్థ, వెనుక కూర్చుని ప్రయాణించే కస్టమర్‌కు మాత్రం హెల్మెట్ అందించకపోవడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికుల భద్రతను ప్రశ్నిస్తూ ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ బద్దం రాజు గౌడ్ తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (꠰꠰ా) దాఖలు చేశారు.
నగరంలో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో బైక్‌పై వెనుక కూర్చుని ప్రయాణించే పిలియన్ రైడర్ల ప్రాణాలకు కూడా తగిన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్న సంస్థలు వారి భద్రత విషయంలోనూ బాధ్యత వహించాలని కోరారు.
బైక్ నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే ప్రయాణికుడికి కూడా హెల్మెట్ తప్పనిసరిగా అందించాలని, ప్రమాదం జరిగినప్పుడు ఇద్దరికీ వర్తించేలా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పిటిషన్‌లో డిమాండ్ చేశారు.
అంతేకాకుండా ప్రమాదాల సమయంలో సంస్థల బాధ్యతను నిర్ధారించేలా తగిన నిబంధనలు రూపొందించాలని కోర్టును కోరారు.
ప్రయాణికుల భద్రతను విస్మరించి కేవలం వ్యాపారానికే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ పిటిషన్ ప్రాధాన్యత సంతరించుకుంది. బైక్ టాక్సీ సేవలను వినియోగించుకునే లక్షలాది మంది ప్రయాణికుల భద్రతకు సంబంధించిన ఈ అంశంపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఆసక్తి నెలకొంది.

దేవాపూర్‌లో 122 మందికి చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

- అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు అందజేత

కాసిపేట, నవంబర్ 21:(మన మీ వార్త మండల ప్రతినిధి)



కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సిడం రాందాస్ అధ్వర్యంలో 122 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ రత్నం సుకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ రౌతు సత్తయ్య, మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీఓ షేక్ సప్తర్ అలీ, అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు పొన్నాల మహేష్, మద్దిమడ సర్పంచ్ ఆడె దివ్య జంగు, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రత్నం ప్రదీప్, ఉపసర్పంచ్ గుండ అనసూయ, పంచాయతీ కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, జనార్దన్, కొమ్ముల బాబు, అనంతరావు, కృష్ణారావు, మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సమయపాలనపై అవగాహన

- ఉన్నత లక్ష్యాల సాధనకు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కాసిపేట, నవంబర్ 21:(మన మీ వార్త మండల ప్రతినిధి)



మంచిర్యాల ప్రాంతంలోని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో కాసిపేట మండలం మల్కేపల్లి ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు సమయపాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు రోజువారీ సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, చదువుతో పాటు ఇతర పనులకు సమయాన్ని ఎలా కేటాయించుకోవాలి, ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణతో కూడిన సమయపాలన ఎంత ముఖ్యమో వివరించారు. సరైన ప్రణాళికతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొట్నాక భీంరావు, ఉపాధ్యాయుడు మడావి దిందార్షా, పాఠశాల ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంటపల్లిలో ఆర్థిక అవగాహన కార్యక్రమం

- కేవైసీ నమోదు, బ్యాంకింగ్ సేవలు, బీమా పథకాలపై అవగాహన

కాసిపేట, నవంబర్ 21:(మన మీ వార్త మండల ప్రతినిధి)



మందమర్రి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో వీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి యాపల్ ఎస్‌బీఐ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ హరీష్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించారు.

వీడ్స్ సంస్థ కౌన్సిలర్లు రాహుల్, రాజ్‌కుమార్, తిరుపతి పాల్గొన్నారు.ముఖ్యంగా బ్యాంకు ఖాతాలకు సంబంధించిన కేవైసీ (వినియోగదారుల గుర్తింపు వివరాల నమోదు) ప్రాముఖ్యతను వివరించారు. ఖాతాదారులు తమ ఆధార్, ఇతర గుర్తింపు పత్రాలతో కేవైసీ వివరాలను సరిచూసుకొని అవసరమైన నవీకరణలు చేసుకోవాలని సూచించారు.

అలాగే పొదుపు ఖాతాలు, స్థిర నిక్షేపాలు, బంగారు రుణాలు, వివిధ బీమా పథకాలు, అటల్ పెన్షన్ యోజన, బాలికల భవిష్యత్తుకు ఉపయోగపడే సుకన్య సమృద్ధి యోజన పథకాల గురించి వివరించారు. పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఓటీపీలు వెల్లడించవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎర్రగుంటపల్లి గ్రామ ప్రజలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

మద్దిమడ, తాటిగూడలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా గ్రామసభలు

- అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల బీమా భరోసా





కాసిపేట, నవంబర్ 21:(మన మీ వార్త మండల ప్రతినిధి)

కాసిపేట మండలంలోని మద్దిమడ, తాటిగూడ గ్రామపంచాయతీల్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మద్దిమడలో సర్పంచ్ ఆడె దివ్య జంగు, తాటిగూడలో సర్పంచ్ మడావి వెంకటేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించే పథకం వివరాలను అధికారులు, ప్రజాప్రతినిధులు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకొని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాటిగూడలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి, మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ రత్నం సుకుమారి, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీఓ షేక్ సప్తర్ అలీ, ఆత్మ కమిటీ చైర్మన్ రౌతు సత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్నాల మహేష్, దేవాపూర్ సర్పంచ్ సిదం రాందాస్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రత్నం ప్రదీప్, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తొంబరావుపేటలో ఇందిరమ్మ జీవిత బీమా కర పత్రం ఆవిష్కరణ

- ఎంతో గొప్ప ఆలోచనతో రూపొందించిన ప్రజా సంక్షేమ పథకం ఇందిరా జీవిత భీమా



మన మీ వార్త నవంబర్ 21 మేడిపల్లి

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ తొంబర్రావుపేట గ్రామంలో ఇందిరమ్మ జీవిత భీమా కరపత్రాన్ని గ్రామంలోని ప్రముఖులు ఆవిష్కరించారు

ఒక కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోకుండా మరణిస్తే ఆ కుటుంబం ఎంతటి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందో అలాంటి పేద,మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతోనే తెలంగాణ ప్రభుత్వం రూ. 5 లక్షల జీవిత బీమా భరోసాను అందిస్తోంది

ఇది కేవలం ఒక పథకం కాదు ఒక కుటుంబానికి భరోసా, ఒక తల్లికి ధైర్యం, భార్యకు అండ, పిల్లల భవిష్యత్తుకు రక్షణ గా ఉంటుంది

ఈ కర పత్రం ఆవిష్కరణ కార్యక్రమం లో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

పేదల ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న!







- ముదిరాజ్‌లతో పాటు అన్ని పేద వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మత్స్యకారుల ఆదాయం పెంచేందుకు కోల్డ్ స్టోరేజీ, ఫుడ్ ప్రాసెసింగ్ సదుపాయాలు కల్పిస్తాం: మంత్రి జూపల్లి

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో నవంబర్ 21 మీ వార్త

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకోల్ న్యూస్ : పేదల కష్టాలను తన కష్టాలుగా భావించి, వారి ఆత్మగౌరవం, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప మహనీయుడు పండుగ సాయన్న అని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామంలో పండుగ సాయన్న విగ్రహాన్ని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, ప్రముఖ కళాకారుడు బిత్తిరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం పోరాడిన సాయన్న జీవితం నేటి తరాలకు స్ఫూర్తి...

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఎన్ని అవరోధాలు ఎదురైనా పేదల పక్షాన నిలబడి వారి హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం నేటి తరాలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పండుగ సాయన్న విగ్రహం కేవలం ప్రతిమ మాత్రమే కాదని, పేదల ఆత్మగౌరవానికి, హక్కుల సాధన కోసం సాగిన పోరాటానికి ప్రతీక అని అన్నారు.మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జ్యోతిబా ఫూలే, పండుగ సాయన్న వంటి మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలోని పేదల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ముదిరాజ్‌ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి...

ముదిరాజ్ సమాజం ఎన్నో ఏళ్లుగా అనేక అడ్డంకులు, అవమానాలను ఎదుర్కొంటూ సాధిస్తున్న పురోగతి అభినందనీయమని మంత్రి అన్నారు. ముదిరాజ్‌లతో పాటు మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీసీ వర్గీకరణపై వస్తున్న అభ్యర్థనలను న్యాయబద్ధంగా పరిశీలించి, విద్యా, ఉద్యోగ రంగాల్లో మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.

మత్స్యకారుల ఆదాయం పెరిగేలా ఆధునిక సదుపాయాలు...

చెరువులు, రిజర్వాయర్లపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు కేవలం చేపల పెంపకమే కాకుండా కోల్డ్ స్టోరేజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకింగ్, మార్కెటింగ్ వంటి ఆధునిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ సదుపాయాలు అందుబాటులోకి వస్తే మత్స్యకారులకు చేపలకు మెరుగైన ధర లభించడంతో పాటు వారి ఆదాయం కూడా పెరుగుతుందని వివరించారు.ఈ ప్రాంతంలో మత్స్య రంగ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

పిల్లల చదువే కుటుంబానికి నిజమైన ఆస్తి...

ప్రతి కుటుంబం తమ పిల్లల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. "మన నిజమైన ఆస్తి మన పిల్లలు.. వారి ఆస్తి చదువు" అని పేర్కొంటూ, అప్పులు చేసి అనవసర ఖర్చులకు దూరంగా ఉండాలని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

పండుగ సాయన్న ఆశయాల సాధనకు ఐక్యంగా కృషి చేయాలి...

పండుగ సాయన్న ఆశయాలకు అనుగుణంగా పేదల కష్టాల్లో భాగస్వాములై, గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ముదిరాజ్ సోదరులకు, మత్స్యకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు...

స్వచ్ఛ శౌచాలయం గౌరవప్రదమైన భవిష్యత్

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ఐడీఓసీలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పోస్టర్లు, బ్యానర్ ఆవిష్కరణ



రాజన్న సిరిసిల్ల: స్వచ్ఛ శౌచాలయం గౌరవప్రదమైన భవిష్యత్ అనే నినాదంతో జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం, స్వచ్ఛ శౌచాలయం గౌరవప్రదమైన భవిష్యత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులతో కలిసి పోస్టర్లు, బ్యానర్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఆవిష్కరించారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ శౌచాలయం గౌరవప్రదమైన భవిష్యత్ అనే నినాదంతో అక్టోబర్ 19 నుంచి మొదలై డిసెంబర్ 10వ తేదీ మానవ హక్కుల దినోత్సవం వరకు కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మరుగుదొడ్డి లేనివారు నిర్మించుకోవాలని, నిర్మించుకున్న మరుగుదొడ్లను ఉపయోగంలో ఉండేలా చూడాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలు, వీవో భవనాలు, పాఠశాలలు, పబ్లిక్ ప్రదేశాల్లో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలు చేయాలని, వాటికి తప్పనిసరిగా నీటి సదుపాయం ఉండేలా వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు. ఈ మేరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామంలో ఇప్పటికే నిర్మించిన ఇందిరమ్మ గృహాల మరుగుదొడ్లు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, వీవో బిల్డింగ్ వద్ద నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, అంగన్వాడీ భవనాల వద్ద నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ఇండ్లలో నిర్మించిన నూతన మరుగుదొడ్లను అలంకరించి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామాలలో ఇంకా మరుగుదొడ్లు నిర్మించుకొని వారిని గుర్తించాలని సూచించారు. పాఠశాలల విద్యార్థులు, మహిళలకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసేలా అవగాహన కల్పించాలని, చెత్త బండికి ఇచ్చేలా తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ఎస్ బీఎం బాధ్యులు సురేష్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆపద వేళ కుటుంబానికి రూ.5 లక్షల భరోసా



కరీంనగర్ : జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కరీంనగర్ జిల్లాలో ప్రారంభమైన నమోదు శిబిరాలు నెల రోజుల పాటు గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో క్యాంపులు. కుటుంబానికి ఒకరికి మాత్రమే బీమా నామినీలకు రూ.5 లక్షల పరిహారం. 18 నుంచి 59 ఏళ్లలోపు వారికి అర్హత ఇతర బీమా పథకాల లబ్ధిదారులకూ అవకాశం. కరీంనగర్ జిల్లాలో ఆహార భద్రత కార్డు హౌస్ హోల్డ్స్ 3,49,125 కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కు దూరమైతే ఆ ఇంటి పరిస్థితి ఏమిటి? పిల్లల చదువులు, కుటుంబ అవసరాలు, భవిష్యత్తు బాధ్యతలకు ఆర్థిక భరోసా ఎలా? ఇలాంటి ఆపద సమయంలో పేద కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోకుండా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. కుటుంబ పోషకుడిని కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి ఆర్థిక అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లాలో శుక్రవారం నుంచి నమోదు శిబిరాలు ప్రారంభమయ్యాయని, నెల రోజుల వ్యవధిలో అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో అర్హులైన కుటుంబాల వివరాలను నమోదు చేస్తామని వెల్లడించారు.

కుటుంబానికి ఒకరికి రూ.5 లక్షల బీమా.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. సాధారణంగా కుటుంబాన్ని పోషించే సంపాదనపరుడికి ప్రాధాన్యం ఉంటుందని, ఒక కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదించేవారు ఉన్నట్లయితే వారిలో ఎవరికి బీమా వర్తింపజేయాలనేది కుటుంబమే నిర్ణయించుకోవాలని సూచించారు. బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో ఆయన లేదా ఆమె ఎంపిక చేసుకున్న నామినీలకు రూ.5 లక్షల పరిహారం అందుతుందని వివరించారు. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉందని, వారికి ఎంతెంత వాటా కేటాయించాలనేది బీమా పొందే వ్యక్తి నిర్ణయించుకోవచ్చని తెలిపారు. అర్హులైన కుటుంబాలు తమ సమీపంలోని నమోదు శిబిరాలకు అవసరమైన పత్రాలతో హాజరై వివరాలను నమోదు చేసుకోవాలని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు.

12 ఏళ్లలో 50 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి!

ప్రపంచంలో భారత్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధిస్తోందని, ఆలోచనా విధానంలో వచ్చిన మార్పుతోనే దేశం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గత 12 ఏళ్లలో దేశంలో సుమారు 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని వెల్లడించారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం ఈ పురోగతి సాధ్యమైందని పేర్కొన్నారు. ఆలోచనల్లోని పరిమితులను అధిగమించినప్పుడే దేశం తన అసలైన సామర్థ్యాన్ని గుర్తించగలదని చెప్పారు. ఐఐటీ ఖరగ్‌పుర్ వజ్రోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని.. సంస్థ 75 ఏళ్ల ప్రస్థానానికి గుర్తుగా ప్రత్యేక స్మారక నాణేన్ని ఆవిష్కరించారు. ఒకప్పుడు స్వాతంత్ర్య సమరయోధులను నిర్బంధించిన శిబిరంగా ఉన్న ఈ ప్రాంగణం నేడు ఆకాంక్షల నుంచి ఆత్మనిర్భరత వైపు భారత్ సాగిస్తున్న ప్రయాణానికి ప్రతీకగా నిలుస్తోందని కొనియాడారు.

పేదరికంపై ఆలోచనా విధానంలో మార్పు

ఒకప్పుడు పేదరికాన్ని శాశ్వత సమస్యగా భావించేవారని మోదీ వ్యాఖ్యానించారు. ఐదు దశాబ్దాల క్రితం నుంచే పేదరిక నిర్మూలన నినాదాలు వినిపించినప్పటికీ, వాటికి అనుగుణంగా విధానపరమైన చర్యలు తీసుకోవడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. దేశ జనాభా ఎక్కువగా ఉండటంతో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదనే భావన అప్పట్లో ఉండేదని అన్నారు. తమ ప్రభుత్వం ఆ ఆలోచనా ధోరణిని మార్చి పేదలకు సాధికారత కల్పించే దిశగా చర్యలు చేపట్టిందని వివరించారు.

మరుగుదొడ్ల నిర్మాణంపైనా విమర్శలు

తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎర్రకోట నుంచి చేసిన ప్రసంగాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. పేదల కోసం మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తానని



ప్రకటించినప్పుడు విమర్శలు ఎదురయ్యాయని తెలిపారు. ప్రధానమంత్రి మరుగుదొడ్ల గురించి మాట్లాడటమేంటని పార్లమెంటులో కొందరు ఎగతాళి చేశారని చెప్పారు. అయితే పేదలకు, ముఖ్యంగా మహిళలకు, తల్లులకు మరుగుదొడ్ల అవసరం ఎంత ఉందో విమర్శించినవారు గుర్తించలేకపోయారని పేర్కొన్నారు. అధికారాన్ని ప్రజల సాధికారతకు ఉపయోగించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

దేశమే ప్రథమం కావాలి

ఐఐటీ ఖరగ్‌పుర్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు దేశమే ప్రథమం అనే భావనతో ముందుకు సాగాలని ప్రధాని పిలుపునిచ్చారు. వారి ప్రతిభ, పరిశోధనలు దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. గత 75 ఏళ్లుగా ఐఐటీ ఖరగ్‌పుర్ దేశానికి విశేష సేవలు అందించిందని ప్రశంసించారు. సంస్థ వందో వార్షికోత్సవం అభివృద్ధి చెందిన భారత్‌లో జరిగేలా విద్యార్థులు, అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు.

యువతకు అంతరిక్ష రంగంలో అవకాశాలు

భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థలు, స్టార్టప్‌లకు ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని మోదీ తెలిపారు. గతంలో ప్రభుత్వ సంస్థలకే పరిమితమైన ఈ రంగాన్ని యువతకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఐఐటీ ఖరగ్‌పుర్ పూర్వ విద్యార్థి పవన్ కుమార్ చందన స్థాపించిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థను ఈ సందర్భంగా ప్రస్తావించారు. భారత్ తొలి ప్రైవేటు రాకెట్ అభివృద్ధి, ప్రయోగంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. అనేక అంతరిక్ష స్టార్టప్‌లు దేశ అంతరిక్ష కార్యక్రమానికి కొత్త దిశానిర్దేశం చేస్తున్నాయని అన్నారు.

సెమీకండక్టర్ రంగంలో ముందడుగు

సెమీకండక్టర్ తయారీలో భారత్ సాధిస్తున్న పురోగతిని ప్రధాని వివరించారు. సుమారు ఐదు దశాబ్దాల క్రితం ఒక సంస్థ సెమీకండక్టర్ల తయారీకి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చినా, అప్పట్లో ఆ ప్రతిపాదనకు అవకాశం కల్పించలేదని గుర్తుచేశారు. దీంతో దేశం కీలక మైన అవకాశాన్ని కోల్పోయిందన్నారు. తాము సెమీకండక్టర్ మిషన్‌ను ప్రారంభించినప్పుడు ఆలస్యమైందంటూ విమర్శలు వచ్చినప్పటికీ వెనక్కి తగ్గలేదని చెప్పారు. ప్రస్తుతం దేశంలో చిప్ తయారీ రంగం అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

పరిమిత ఆలోచనలను అధిగమించాలి

వ్యక్తులు తమ కలలకు, ప్రతిభకు తామే హద్దులు విధించుకోవద్దని మోదీ సూచించారు. ఇలాంటి పరిమిత ఆలోచనలు వ్యక్తుల ఎదుగుదలతో పాటు దేశ పురోగతిని కూడా అడ్డుకుంటాయని అన్నారు. మన ఆలోచనల పరిధినే ప్రపంచపు పరిధిగా భావించకూడదని పేర్కొన్నారు. కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే స్తబ్ధతను వీడి వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశం తన ఆలోచనా హద్దులను అధిగమించినప్పుడే పూర్తి సామర్థ్యాన్ని చాటుకోగలదని స్పష్టం చేశారు.

అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్..

భక్తుల మనోభావాలను గౌరవిస్తూ నిర్ణయం తీసుకున్నామన్న మంత్రి రామ్మోహన్ నాయుడు

శబరిమల యాత్ర చేపట్టే అయ్యప్ప భక్తులకు కేంద్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. విమానాల్లో ప్రయాణించే సమయంలో పవిత్రమైన 'ఇరుముడి'ని క్యాబిన్ బ్యాగేజీగా తమ వెంట తీసుకెళ్లేందుకు అనుమతి మంజూరు చేసింది. భక్తుల మనోభావాలు, సాంప్రదాయాలను గౌరవిస్తూ వరుసగా మూడో ఏడాది కూడా ఈ సడలింపును కొనసాగిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అధికారికంగా వెల్లడించారు.

శతాబ్దాలుగా అయ్యప్ప స్వామి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఇరుముడిని వెంట తీసుకెళ్లడం ఆచారంగా వస్తోందని మంత్రి పేర్కొన్నారు. అయ్యప్ప స్వాములు తమ పవిత్ర యాత్రను ఎటువంటి అసౌకర్యాలు లేకుండా సాఫీగా కొనసాగించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలో బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (దీజూూ), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (జ×ూఖీ)తో పాటు విమానాశ్రయాల నిర్వాహకులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. పవిత్ర దీక్ష చేపట్టి యాత్రకు బయలుదేరే భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ నిర్ణయానికి సంబంధించి కేంద్ర పౌర విమానయాన శాఖ అధికారిక ఉత్తర్వులను కూడా జారీ చేసింది. విమానాల్లో భద్రతా కారణాల దృష్ట్యా సాధారణంగా నిషేధించే వస్తువుల జాబితా నుంచి ఇరుముడికి మినహాయింపునిస్తూ గతంలో



ఇచ్చిన ఆదేశాలు ఈ సీజన్‌లోనూ అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని విమానాశ్రయాల రీజినల్ కార్యాలయాలు, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ూూ×), ప్రైవేట్ ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లు నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. సాధారణంగా ఇరుముడిలో నెయ్యి నింపిన కొబ్బరికాయ, కర్పూరం వంటి పూజా ద్రవ్యాలు ఉంటాయి. విమానయాన భద్రతా నిబంధనల ప్రకారం ద్రవ పదార్థాలు, మండే స్వభావం గల వస్తువులను క్యాబిన్‌లోకి అనుమతించరు. అయితే శబరిమల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, భక్తుల భక్తి భావాలను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మినహాయింపు ఇచ్చింది. విమానాల్లో ప్రయాణించే వేలాది మంది భక్తులకు ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది.

100 రోజులైనా ముగియని పార్లమెంట్ సమావేశాలు!

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 100 రోజులు గడిచినా, ఇప్పటివరకు అధికారికంగా ప్రోరోగ్ కాకపోవడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. దేశం 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకునే వరకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను వాయిదా వేయాలని సూచించారు. అదే సమయంలో ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య ఆధారంగానే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

డీలిమిటేషన్‌ను వాయిదా వేయాలి

సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా జైరాం రమేశ్ స్పందించారు. వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 100 రోజులు పూర్తయినా, అధికారికంగా ముగియకపోవడంపై ప్రశ్నలు లేవనెత్తారు. డీలిమిటేషన్ బిల్లులోని ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం ఏ రాజకీయ పార్టీతోనూ సమగ్రంగా చర్చించలేదని ఆరోపించారు. ఈ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోదీకి నాలుగు లేఖలు రాసినా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయలేదని విమర్శించారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, రాజకీయ, సామాజిక, సైనిక, విదేశాంగ సవాళ్లపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.

గతంలోనూ పునర్విభజన వాయిదా

నియోజకవర్గాల పునర్విభజనను గతంలోనూ వాయిదా వేసిన సందర్భాలున్నాయని జైరాం రమేశ్ గుర్తుచేశారు. 1976లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ డీలిమిటేషన్‌ను 25 ఏళ్లపాటు



వాయిదా వేశారని, 2001లో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి మరో 25 ఏళ్లపాటు వాయిదాను పొడిగించారని తెలిపారు. వారిద్దరూ వివేకవంతమైన నిర్ణయాలు తీసుకున్నారని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల పునర్విభజన వంటి కీలక అంశాలపై ప్రశాంత వాతావరణంలో చర్చలు జరగాలని, అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.

మోదీ ప్రసంగంపై జైరాం రమేశ్ వ్యాఖ్యలు

నవంబర్ 19న ఫిక్కీ సమావేశంలో ప్రధాని మోదీ చేసిన ప్రసంగంపైనా జైరాం రమేశ్ స్పందించారు. దేశ ఆర్థిక పరిస్థితిపై ప్రధాని తీవ్ర ఆందోళనతో ఉన్నట్లు కనిపించారని వ్యాఖ్యానించారు. ఆర్థిక వ్యవస్థపై ఇంతటి ఆందోళన ఉన్నప్పుడు కీలకమైన డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చించేందుకు ప్రశాంతమైన వాతావరణం అవసరమని అభిప్రాయపడ్డారు.

ప్రోరోగ్ జాప్యంలో కొత్త రికార్డు

ఈ ఏడాది ఆగస్టు 13న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. అయితే ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడినప్పటికీ అధికారికంగా ప్రోరోగ్ చేయలేదు. గతంలోనూ ఇలాంటి సందర్భాలు ఉన్నప్పటికీ ప్రస్తుత జాప్యం కొత్త రికార్డుగా నిలిచింది. గతంలో 2008లో 87 రోజులు, 1987లో 76 రోజులు, 1989లో 54 రోజులు, 2006, 2013లో 49 రోజులు, 1963లో 41 రోజుల పాటు సమావేశాలు ప్రోరోగ్ కాలేదు. తాజా పరిణామంతో ఈ రికార్డులన్నీ అధిగమించబడ్డాయి. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, డీలిమిటేషన్ అంశాల నేపథ్యంలో సమావేశాలను అధికారికంగా ముగించకపోవడంపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.

కల్తీ మద్యం మరణాలు ప్రమాదం కాదు.. ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం!



మణిపూర్‌లోని చందేల్ జిల్లాలో కల్తీ మద్యం సేవించి పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఈ మరణాలు అనుకోకుండా జరిగిన ప్రమాదం కాదని, బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితమని ఆరోపించారు. విషపూరిత మద్యం కారణంగా పలువురు మరణించారన్న వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇంకా నిద్రపోతోందా?

సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మణిపూర్‌లో గతంలో జరిగిన హింసాకాండ వందలాది కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీసిందని, ఇప్పుడు కల్తీ మద్యం ఘటన మరిన్ని కుటుంబాల్లో విషాదాన్ని నింపిందని విమర్శించారు. అయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు తగిన పరిహారం, పూర్తి సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు.

15 మంది మృతి.. 150 మందికిపైగా బాధితులు

చందేల్ జిల్లాలోని చక్పి కరోంగ్, పరిసర ప్రాంతాల్లో స్థానికంగా తయారు చేసిన మద్యం సేవించడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. మద్యంలో మెథనాల్ అనే విషపూరిత రసాయనం కలవడం వల్లే మరణాలు సంభవించి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. గత రెండు మూడు రోజులుగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో ఇప్పటివరకు కనీసం 15 మంది మరణించినట్లు సమాచారం. ఇంఫాల్‌లోని షిజా ఆస్పత్రిలో 150 మందికిపైగా బాధితులు చేరి చికిత్స పొందుతున్నారు. బబినా ఆస్పత్రిలోనూ పలువురికి వైద్య సేవలు అందిస్తున్నారు. బాధితుల్లో ఎక్కువ మంది మధ్యవయస్కులు, యువకులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

ఆస్పత్రుల్లో బాధితులను పరామర్శించిన సీఎం

మరోవైపు మణిపూర్ ముఖ్యమంత్రి యుమ్నామ్ ఖేమ్‌చంద్ సింగ్ శుక్రవారం ఇంఫాల్‌లోని షిజా, బబినా ఆస్పత్రులను సందర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రత్యేక వైద్య బృందంతో పాటు అత్యవసర మందులను చందేల్ జిల్లాకు పంపించారు. ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. బాధితులకు ఆర్థిక సాయం అందిస్తామని భరోసా కల్పించారు.

అక్రమ మద్యం తయారీపై విచారణ

కల్తీ మద్యం తయారీ వెనుక ఎవరున్నారు? విషపూరిత మెథనాల్ ఎక్కడ కలిసింది? అక్రమ మద్యం సరఫరా వ్యవస్థలో ఎవరెవరి పాత్ర ఉంది? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేపట్టాల్సి ఉంది. మరోవైపు అనుమానాస్పద నాటుసారాను సేవించవద్దని, అక్రమ మద్యం తయారీ కేంద్రాల సమాచారం తెలిస్తే అధికారులకు తెలియజేయాలని చందేల్ జిల్లా యంత్రాంగం ప్రజలకు సూచించింది. బాధితులకు వైద్య సహాయం అందించడంతో పాటు ఈ ఘటనకు కారణమైన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

కశ్మీర్ లోయలో ఉగ్రవాదులే లేరు!



కశ్మీర్ లోయలో ప్రస్తుతం క్రియాశీల కశ్మీరీ ఉగ్రవాదులు ఎవరూ మిగలలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఇటీవల పుల్వామాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబాతో సంబంధం ఉన్న చివరి క్రియాశీల కశ్మీరీ ఉగ్రవాదిని భద్రతా దళాలు హతమార్చాయని వెల్లడించారు. 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత కశ్మీర్‌లో పరిస్థితులు గణనీయంగా మారాయని పేర్కొన్నారు. శనివారం అరుణాచల్ ప్రదేశ్‌లోని బందర్‌దేవాలో ఉన్న పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్ పోలీసులకు ప్రతిష్టాత్మకమైన 'ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్' పురస్కారాన్ని అందజేశారు.

ఉగ్రవాదానికి చరమగీతం: అమిత్ షా

1990లో కశ్మీర్‌లో ఉగ్రవాదం తీవ్రస్థాయికి చేరుకుందని అమిత్ షా గుర్తుచేశారు. అప్పట్లో కశ్మీర్‌ను భారత్‌లో అంతర్భాగంగా కొనసాగించగలమా అనే ఆందోళనలు వ్యక్తమయ్యాయని చెప్పారు. ఆ సమయంలో అప్పటి ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయారని, క్లిష్ట పరిస్థితుల్లో భద్రతా దళాలు చూపిన ధైర్యసాహసాలే కశ్మీర్‌ను దేశంతో ఐక్యంగా ఉంచాయని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భద్రతా బలగాల పాత్ర ఎనలేనిదని ప్రశంసించారు.

ఆర్టికల్ 370 రద్దుతో మార్పు

2019లో ఆర్టికల్ 370 రద్దు చేసినప్పుడు ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించాయని అమిత్ షా అన్నారు. ఆర్టికల్ 370కి, ఉగ్రవాదానికి సంబంధం ఏమిటని ప్రశ్నించాయని గుర్తు చేశారు. అయితే ఆ నిర్ణయం కశ్మీర్ యువతలో వేర్పాటువాద భావజాలాన్ని బలహీనపరిచిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కశ్మీర్ లోయలో ఒక్క క్రియాశీల కశ్మీరీ యువ ఉగ్రవాది కూడా లేడని ప్రకటించారు. ఈ పరిణామం దేశ ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు.

అరుణాచల్ పోలీసుల సేవలకు గుర్తింపు

అరుణాచల్ ప్రదేశ్ పోలీసులు అంతర్గత భద్రతా సవాళ్లు, తిరుగుబాటు, వ్యవస్థీకృత నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ నేరాలను సమర్థంగా ఎదుర్కొంటున్నారని అమిత్ షా ప్రశంసించారు. వారి సేవలను గుర్తిస్తూ ప్రతిష్టాత్మకమైన 'ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్' పురస్కారాన్ని అందజేశారు. ఈ గౌరవం పోలీసు సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు, నాయకత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ పురస్కారం మరింత బాధ్యతతో పనిచేసేందుకు పోలీసులకు స్ఫూర్తినిస్తుందని అన్నారు.

ఈశాన్యానికి అభివృద్ధి బాట

2014 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈశాన్య రాష్ట్రాల్లో అభివృద్ధి కొత్త దశకు చేరుకుందని అమిత్ షా అన్నారు. ఈశాన్య ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం ఏమి చేసిందని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించినప్పుడల్లా తనకు చిరునవ్వు వస్తుందని వ్యాఖ్యానించారు. అరుణాచల్ ప్రదేశ్‌లో అభివృద్ధికి కొత్త శకం ప్రారంభమైందని తెలిపారు. 'సూర్యుడు ఉదయించే భూమి'గా పేరొందిన అరుణాచల్ ప్రదేశ్‌లో శాంతి, భద్రత, అభివృద్ధి దేశానికి ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు శాశ్వత శాంతి నెలకొల్పేందుకు కేంద్రం కృషి చేస్తోందని వెల్లడించారు.

ఒక్కో కుటుంబంలో ఒకరికే బీమా

-మొదటిపేజీ తరువాయి

నామినీకి రూ.5 లక్షల బీమా సాయం అందించనున్నారు. ఇప్పటికే వివిధ శాఖల ద్వారా అమలవుతున్న జీవిత బీమా, ఇతర బీమా పథకాలు యథావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ పథకాల పరిధిలోకి రాని కుటుంబాలనే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో నమోదు చేయాలని ఆదేశించింది.

ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యక్తికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఇంటి యజమాని లేదా కుటుంబాన్ని పోషించే సంపాదనపరుడిని బీమా పరిధిలోకి తీసుకుంటారు. నమోదు సమయంలో లబ్ధిదారుడి వయసు 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉండాలి. వయసు నిర్ధారణకు ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటారు. ఆధార్‌లో పుట్టిన సంవత్సరం మాత్రమే నమోదై ఉంటే జులై 1వ తేదీని పుట్టిన తేదీగా పరిగణించాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఆధార్‌లో పుట్టిన తేదీ తప్పుగా ఉంటే సరిచేసుకున్న తర్వాతే దరఖాస్తు చేసుకోవాలి.

లబ్ధిదారుడి హాజరు తప్పనిసరి

బీమా కోసం ప్రతిపాదించిన వ్యక్తి స్వయంగా శిబిరానికి హాజరై నామినీ వివరాలు అందించాలి. అనారోగ్యం లేదా దివ్యాంగత్వం కారణంగా హాజరు కాలేని పరిస్థితుల్లో క్యాంప్ ఇన్‌చార్జి వారి ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేయాలి. ప్రత్యేక వెబ్‌సైట్, మొబైల్ అప్లికేషన్ల ద్వారానే నమోదు ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం సూచించింది. ఓటీపీ ఆధారంగా వివరాలను ధ్రువీకరించనున్నారు.

ఆధార్, రేషన్ కార్డు తప్పనిసరి

దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, ఆహార భద్రత (రేషన్) కార్డు జిరాక్స్ ప్రతులను సమర్పించడంతో పాటు మొబైల్ నంబరు ఇవ్వాలి. రేషన్ కార్డులోని కుటుంబ సభ్యుల వివరాలను పౌరసరఫరాల శాఖ సమాచారం ఆధారంగా అధికారులు పరిశీలిస్తారు. దరఖాస్తుదారుడు నామినీ వివరాలను నమోదు చేయాలి. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలు ఉంటే రూ.5 లక్షల మొత్తాన్ని ఎవరికెంత చెల్లించాలో స్పష్టంగా



తెలియజేయాలి.

మైనర్ నామినీకి సంరక్షకుడు

నామినీ మైనర్ అయితే, అతని తరఫున క్లెయిమ్ స్వీకరించేందుకు మేజర్ అయిన వ్యక్తి లేదా సంరక్షకుడి వివరాలను నమోదు చేయాలి. బీమా పొందిన వ్యక్తి కంటే ముందే నామినీ మరణించినా, నామినీని మార్చుకోవాలనుకున్నా నిబంధనల ప్రకారం మార్పులు చేసుకోవచ్చు.

ఏడాది పాటు బీమా రక్షణ

పాలసీ ప్రారంభమైన తేదీ నుంచి సంబంధిత పాలసీ సంవత్సరం ముగిసే వరకు బీమా కవరేజీ వర్తిస్తుంది. శిబిరాల నిర్వహణ నుంచి నమోదు ప్రక్రియ వరకు జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలి. అదనపు కలెక్టర్ లేదా ఇతర సీనియర్ అధికారిని జిల్లా స్థాయి నోడల్ అధికారిగా నియమించాలి. ప్రతి మండలం, పురపాలక సంఘానికి జిల్లా స్థాయి అధికారిని సమన్వయ అధికారిగా నియమించాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు, వార్డుల పరిధిలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు సమన్వయ బాధ్యతలు నిర్వహించాలి.

రేషన్ కార్డు నంబరే దరఖాస్తు సంఖ్య

దరఖాస్తుదారుడి రేషన్ కార్డు నంబరునే దరఖాస్తు సంఖ్యగా, ప్రత్యేక గుర్తింపు నంబరుగా ఉపయోగించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జారీ చేసిన రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకే ఈ బీమా వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ధ్రువీకరణ ప్రక్రియను సంబంధిత స్వస్థల జిల్లాలో నిర్వహిస్తారు. ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుదారులు ముందుగా ఆ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించింది.

తెలంగాణకు నమో భారత్ ర్యాపిడ్ రైలు!

-మొదటిపేజీ తరువాయి

చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడంతో ప్రయాణ సమయం ఎక్కువగా ఉంటోంది. సాధారణంగా ఈ ప్రయాణానికి సుమారు 8 నుంచి 9 గంటల వరకు సమయం పడుతోంది. దీంతో హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు రైలు ద్వారా వెళ్లాలనుకునే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్కువ సమయంలో గమ్యస్థానానికి చేరుకునే ప్రత్యామ్నాయ రైలు మార్గం అందుబాటులోకి తీసుకురావాలనే డిమాండ్ బలపడుతోంది.

బస్సులపైనే ఎక్కువగా ఆధారం

హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు వెళ్లే ప్రయాణికులకు ఆర్టీసీ బస్సులే ప్రధాన రవాణా సాధనంగా ఉన్నాయి. ఈ మార్గంలో ప్రతి కొద్ది నిమిషాలకో బస్సు అందుబాటులో ఉంటుంది. సాధారణంగా రోడ్డు మార్గంలో ప్రయాణానికి నాలుగు గంటల వరకు సమయం పడుతోంది. సాధారణ బస్సుల్లో కనీస టికెట్ ధర సుమారు రూ.220 నుంచి ప్రారంభమవుతుండగా, ఎక్స్‌ప్రెస్, లగ్జరీ, ఏసీ బస్సుల్లో ఛార్జీలు మరింత ఎక్కువగా ఉంటున్నాయి. పండుగలు, సెలవులు, వారాంతాల్లో ప్రయాణికుల రద్దీ పెరగడంతో టికెట్లు దొరకడం కూడా కష్టమవుతోంది. ట్రాఫిక్ సమస్యలు తోడవడంతో ప్రయాణ సమయం మరింత పెరుగుతోంది.

కొత్త రూట్ ఇదే..

ఈ సమస్యకు పరిష్కారంగా సికింద్రాబాద్ నుంచి ఘట్‌కేసర్, కాజీపేట, పెద్దపల్లి మీదుగా కరీంనగర్‌కు నేరుగా రైలు నడపాలనే ప్రతిపాదన వినిపిస్తోంది. ఈ మార్గంలో ఇప్పటికే పలు రైల్వే మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండటం సానుకూల అంశంగా భావిస్తున్నారు.

– సికింద్రాబాద్ నుంచి ఘట్‌కేసర్ వరకు నాలుగో రైల్వే లైన్ ఉంది.

– ఘట్‌కేసర్ నుంచి కాజీపేట వైపు రెండో లైన్ అందుబాటులో ఉంది.

– కాజీపేట నుంచి పెద్దపల్లి మధ్య మూడో రైల్వే లైన్ అందుబాటులోకి వచ్చింది.

– పెద్దపల్లి నుంచి కరీంనగర్ వరకు సుమారు 35 కిలోమీటర్ల సింగిల్ లైన్ ఉంది.

ఈ రైల్వే మార్గాన్ని సమర్థంగా వినియోగించుకుంటే కొత్త రైలు సర్వీసును ప్రవేశపెట్టేందుకు అవకాశాలను పరిశీలించవచ్చని ప్రతిపాదకులు భావిస్తున్నారు.

మూడున్నర గంటల్లోనే కరీంనగర్!

ప్రతిపాదిత మార్గంలో నమో భారత్ ర్యాపిడ్ రైలు లేదా మెమూ సర్వీసును ప్రవేశపెడితే సికింద్రాబాద్ నుంచి కరీంనగర్‌కు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రైలు మార్గంతో పోలిస్తే నేరుగా పెద్దపల్లి, కాజీపేట మీదుగా ప్రయాణించడం వల్ల సమయం ఆదా అవుతుంది. సుమారు మూడున్నర నుంచి నాలుగు గంటల్లో గమ్యస్థానానికి చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. అయితే రైలు వేగం, స్టాపేజీలు, ట్రాక్ సామర్థ్యం, నిర్వహణ సమయాలు వంటి అంశాల ఆధారంగానే వాస్తవ ప్రయాణ సమయం నిర్ణయమవుతుంది.

గ్రేటర్ హైదరాబాద్ వాసులకూ ప్రయోజనం

ఈ రైలు అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణకు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా హైదరాబాద్‌లోని ఉప్పల్, ఘట్‌కేసర్, చర్లపల్లి, మౌలాలి, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో నివసించే వారికి సమీప రైల్వే స్టేషన్ల నుంచి ప్రయాణించే అవకాశం కలుగుతుంది. తరచూ స్వగ్రామాలకు వెళ్లే ఉద్యోగులు, చదువుల కోసం హైదరాబాద్‌లో ఉంటున్న విద్యార్థులు, వ్యాపార కార్యకలాపాల నిమిత్తం నగరానికి వచ్చే వారికి ప్రయాణ భారం తగ్గుతుంది.

సామాన్యులకు చౌకైన ప్రయాణం

ప్రస్తుతం బస్సులపై ఆధారపడుతున్న ప్రయాణికులకు కొత్త రైలు సర్వీసు ప్రత్యామ్నాయంగా మారనుంది. రైలు ఛార్జీలు అందుబాటులో ఉంటే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుంది. రోడ్లపై వాహనాల రద్దీ కూడా కొంత తగ్గే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వారాంతాలు, పండుగ సమయాల్లో ప్రయాణికులకు అదనపు రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుంది.

ప్రతిపాదన దశలోనే.. రైల్వే శాఖ నిర్ణయంపై ఆసక్తి

సికింద్రాబాద్–కరీంనగర్ మధ్య నమో భారత్ ర్యాపిడ్ రైలు లేదా మెమూ సర్వీసు ప్రవేశపెట్టాలనే అంశం ప్రస్తుతం ప్రయాణికుల డిమాండ్, ప్రతిపాదన స్థాయిలోనే ఉంది. దీనిపై రైల్వే శాఖ అధికారికంగా ఆమోదం తెలిపినట్లు, రైలు ప్రారంభ తేదీని ప్రకటించినట్లు సమాచారం లేదు. కొత్త సర్వీసు ప్రారంభించాలంటే ట్రాక్ సామర్థ్యం, రైళ్ల రాకపోకలకు అనువైన సమయాలు, కోచ్‌ల లభ్యత, స్టేషన్లలో మౌలిక సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉత్తర తెలంగాణ ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

పాలాల మాటున మత్తు దందా!

ఈజీ మనీ కోసం ఆల్ప్రాజోలం తయారీ
అద్దె పరిచయం.. అక్రమ వ్యాపారానికి బాట
ఫార్మా అనుభవాన్ని దుర్వినియోగం చేసిన ఇంటి యజమాని
2.6 కిలోల మత్తు పదార్థం స్వాధీనం.. ఆరుగురి అరెస్ట్

నాగర్‌కర్నూల్: ఈజీ మనీ ఆశ కొందరిని ఎంతటి ప్రమాదకరమైన మార్గాల్లోకి నెడుతుందో నాగర్‌కర్నూల్ జిల్లాలో వెలుగుచూసిన ఆల్ప్రాజోలం తయారీ వ్యవహారం మరోసారి నిరూపించింది. వ్యవసాయ పొలాల మాటున రహస్యంగా నిషేధిత మత్తు పదార్థాన్ని తయారు చేస్తూ ఓ ముఠా పోలీసులకు చిక్కింది. ఇంటి యజమాని, గతంలో అతని ఇంట్లో అద్దెకు ఉన్న వ్యక్తి మధ్య ఏర్పడిన పరిచయం చివరకు అక్రమ వ్యాపారానికి దారితీసింది. ఫార్మా రంగంలో పనిచేసిన అనుభవాన్ని ఉపయోగించుకుని అక్రమ తయారీకి సహకరించిన వ్యక్తితో పాటు పలువురు ఈ వ్యవహారంలో భాగస్వాములయ్యారు. పక్కా సమాచారంతో దాడి చేసిన పోలీసులు ఆరుగురిని అరెస్టు చేసి భారీగా మత్తు పదార్థం, ముడిసరుకు, తయారీ యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

అద్దె పరిచయం.. అక్రమ దందాకు పునాది

నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేటకు చెందిన హనుమంత్‌రెడ్డి గతంలో నిరంజన్‌రెడ్డి ఇంట్లో అద్దెకు ఉండేవాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. సాధారణంగా మొదలైన ఆ పరిచయం క్రమంగా సన్నిహితంగా మారింది. అయితే హనుమంత్‌రెడ్డికి అప్పటికే ఆల్ప్రాజోలం తయారీ వ్యవహారంలో అనుభవం ఉంది. గతంలో ఇదే తరహా అక్రమ కార్యకలాపాలకు పాల్పడి పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లిన అతను పెరోల్‌పై బయటకు వచ్చాడు. మరోవైపు నిరంజన్‌రెడ్డికి ఫార్మా కంపెనీలో పనిచేసిన అనుభవం ఉండటంతో అతని పరిజ్ఞానాన్ని అక్రమ వ్యాపారానికి ఉపయోగించుకోవాలని ఇద్దరూ నిర్ణయించుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

ఫార్మా పరిజ్ఞానం.. అక్రమ తయారీకి వినియోగం

హనుమంత్‌రెడ్డి తన వద్ద ఉన్న అక్రమ వ్యాపార ఆలోచనను నిరంజన్‌రెడ్డితో పంచుకున్నాడు. ఈజీ మనీ సంపాదించాలనే ఆశతో నిరంజన్ కూడా అందుకు అంగీకరించాడు. తనకు ఉన్న పరిచయాలను ఉపయోగించి అవసరమైన యంత్రాలు, ముడిసరుకు సమకూర్చేందుకు సహకరించాడు. అనంతరం మరికొందరిని ఈ వ్యవహారంలో భాగస్వాములుగా చేర్చుకుని వ్యవసాయ క్షేత్రాన్ని అక్రమ తయారీ కేంద్రంగా మార్చినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మొత్తం వ్యవహారంలో హనుమంత్‌రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు వెల్లడైంది.

వేర్వేరు ప్రాంతాల నుంచి ముడిసరుకు

ఈ అక్రమ వ్యాపారానికి అవసరమైన ముడిసరుకును వివిధ ప్రాంతాల నుంచి సమకూర్చుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. రాయచూర్‌లోని ఓ కెమికల్ కంపెనీ నుంచి వేణుగోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి ముడిసరుకును సేకరించి కడపకు చెందిన వెంకటకృష్ణారెడ్డికి అందించేవారు. అతను దానిని తదుపరి ప్రక్రియ కోసం సిద్ధం చేసి బిజినపల్లిలోని నిరంజన్‌రెడ్డికి చేరవేసేవాడు. అక్కడి నుంచి ముఠా సభ్యులు ఆల్ప్రాజోలం తయారు చేసి నాగర్‌కర్నూల్ పరిసర ప్రాంతాల్లోని కల్లు దుకాణాలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

వ్యవసాయ క్షేత్రంలో రహస్యంగా తయారీ

బిజినపల్లి శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఆల్ప్రాజోలం తయారు చేస్తున్నారన్న సమాచారం పోలీసులకు అందింది. దీంతో అధికారులు పక్కా ప్రణాళికతో తనిఖీలు చేపట్టారు. ఈ దాడిలో అక్రమ తయారీ వ్యవహారం బయటపడింది. అక్కడ మత్తు పదార్థంతో పాటు తయారీకి ఉపయోగిస్తున్న యంత్రాలు, భారీ మొత్తంలో ముడిసరుకు లభించాయి. ఈ వ్యవహారంలో మొత్తం ఏడుగురి ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు.

రూ.26 లక్షల విలువైన ఆల్ప్రాజోలం స్వాధీనం

నిందితుల నుంచి సుమారు 2.6 కిలోల ఆల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు రూ.26 లక్షలుగా పోలీసులు అంచనా వేశారు. అంతేకాకుండా రూ.10 లక్షలకు పైగా విలువైన ముడిసరుకు, తయారీ యంత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. మొత్తం తయారీ ప్రక్రియలో ముడి పదార్థం నుంచి తుది ఉత్పత్తి వరకు ముఠా సభ్యుల ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

మరో నిందితుడి కోసం గాలింపు

ఈ కేసులో మొత్తం ఏడుగురు పాల్గొన్నట్లు గుర్తించామని, ఇప్పటికే ఆరుగురిని అరెస్టు చేశామని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ వెల్లడించారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ అక్రమ వ్యాపారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? మత్తు పదార్థాన్ని ఎక్కడి నుంచి సేకరించారు? ఎవరెవరికి విక్రయించారు? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఉన్నతంగా జీవించాలనే ఆశతో కష్టపడి పనిచేయాల్సిన కొందరు అడ్డదారులు ఎంచుకుంటున్నారు. ఫార్మా రంగంలో సంపాదించిన అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడేలా వినియోగించాల్సిన వ్యక్తి అక్రమ తయారీకి సహకరించడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు గతంలో ఇదే తరహా కేసులో పట్టుబడిన వ్యక్తి మళ్లీ అదే దందాలోకి దిగడం నేర ప్రవృత్తిని స్పష్టం చేస్తోంది. తమ జేబులు నింపుకోవాలనే స్వార్థంతో ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ప్రయత్నం చేసిన ముఠా చివరకు పోలీసులకు చిక్కింది. ఈ ఘటన అక్రమ మత్తు పదార్థాల తయారీ, విక్రయాలపై మరింత నిఘా అవసరాన్ని స్పష్టం చేస్తోంది.

వరదలకు చెక్.. వ్యర్థాలతో విద్యుత్!

-మొదటిపేజీ తరువాయి

వరంగల్ కోట కందకం పునరుద్ధరణ ప్రతిపాదనలపై సమావేశంలో చర్చించారు. హనుమకొండలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి అంశాన్ని కూడా సమీక్షించారు. రాష్ట్రంలో మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించుకునేందుకు ప్రత్యేక విధానం రూపొందిస్తున్నారు.

పరిశ్రమలకు శుద్ధి చేసిన నీరు

శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలకు, ముఖ్యంగా టెక్స్‌టైల్ పార్కులకు వినియోగించడం ద్వారా మంచినీటి వనరులపై ఒత్తిడిని తగ్గించవచ్చని అధికారులు వివరించారు. పట్టణాల్లో తాగునీటి సరఫరా, నీటి శుద్ధి, పంపిణీ వ్యవస్థల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించడంపైనా చర్చించారు.

వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి

వరంగల్ మెగా సిటీ ఎకనామిక్ రీజియన్ పరిధిలో వ్యర్థాల నుంచి 10 నుంచి 12 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటుపై సమీక్షించారు. బయో సీఎన్‌జీ ఉత్పత్తి, ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుపైనా చర్చించారు.

వరద ముప్పు నివారణే లక్ష్యం

ఈ ప్రాజెక్టుల ద్వారా పట్టణాల్లో కర్బన ఉద్గారాలను తగ్గించడం, నీటి వనరులను సంరక్షించడం, వరద ముప్పును నివారించడం, పురపాలక సంస్థల నిర్వహణ వ్యయాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్, పురపాలక శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత భారత్.. 2029 లక్ష్యం!



దేశానికి యువతే అతిపెద్ద ఆస్తి అని, అలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పంజాబ్‌లో డ్రగ్స్ సమస్య తీవ్ర ప్రభావం చూపిందని, ప్రస్తుతం హైదరాబాద్‌లోనూ మాదకద్రవ్యాల చలామణి పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత మత్తులో తాము ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. యువతను ఈ ముప్పు నుంచి కాపాడేందుకు మేధావులు, ఐటీ నిపుణులు, యువత డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో నిర్వహించిన 'డ్రగ్ ఫ్రీ ఇండియా' మెగా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కంపెనీల్లో డ్రగ్స్ తయారీ.. ఇళ్లపై గంజాయి సాగు

హైదరాబాద్‌లో మూతపడిన కొన్ని కంపెనీల్లో డ్రగ్స్ తయారు చేస్తున్నారని, నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల పైకప్పులపైనే గంజాయి మొక్కలు పెంచుతున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 2029 నాటికి దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు.

విదేశీ శక్తుల కుట్ర : రాంచందర్‌రావు

దేశ భవిష్యత్తు బాగుండాలంటే యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుకోవాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. దేశ యువతను నాశనం చేసేందుకు విదేశీ శక్తులు కుట్ర చేస్తున్నాయని, అందులో భాగంగా సరిహద్దు ప్రాంతాల్లోని యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మారుస్తున్నాయని ఆరోపించారు.

డ్రగ్స్ కేసులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

డ్రగ్స్ సరఫరా వెనుక విదేశీ శక్తుల హస్తం ఉందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. మాదకద్రవ్యాల నియంత్రణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నషా ముక్త్ భారత్' లక్ష్య సాధనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన డ్రగ్స్ కేసులు, అరెస్టుల వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మణ్, జయప్రకాశ్ నారాయణ, గరికపాటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి ఏమైంది?



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ హయాంలో అభివృద్ధి పథంలో సాగిన గ్రామాలు, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల కొరతతో వెనుకబడుతున్నాయని ఆరోపించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చేసిన పోస్టు రాజకీయంగా చర్చనీయాంశమైంది. తన వాదనకు మద్దతుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన 'ఫైనాన్సెస్ ఆఫ్ పంచాయతీ రాజ్ ఇన్‌స్టిట్యూషన్స్' నివేదికను కేటీఆర్ ప్రస్తావించారు. తెలంగాణ గ్రామ పంచాయతీలు 2022-23 ఆర్థిక సంవత్సరంలో సగటున రూ.16.59 లక్షలు ఖర్చు చేయగా, 2024-25లో ఆ మొత్తం రూ.6.24 లక్షలకు తగ్గిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి వ్యయం గణనీయంగా పడిపోయిందని విమర్శించారు.

నిధులు ఎటు వెళ్తున్నాయి?

ప్రజలు చెల్లించే పన్నులు, ప్రభుత్వం తీసుకొస్తున్న అప్పుల ద్వారా సమకూరుతున్న నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై విమర్శలు గుప్పించారు. నిధులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు కాకపోతే ప్రజలకు ప్రయోజనం ఏమిటని నిలదీశారు.

కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

రేవంత్‌రెడ్డి పాలనలో పల్లె నుంచి పట్నం వరకు అభివృద్ధి కనిపించడం లేదని, విధ్వంసమే జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. గతంలో తెలంగాణ ఎలా ఉండేది, ప్రస్తుతం ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రజలు ఇప్పటికైనా మేల్కొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని తన పోస్టులో పేర్కొన్నారు.

బిజినెస్

ఐఐటీ ఖరగ్‌పూర్‌కు గూగుల్ బంపర్ ఆఫర్

రూ.46 కోట్ల ఏఐ నిధుల బూస్ట్



భారత్‌లో ఏఐ పరిశోధన, ఆవిష్కరణలను కొత్త పుంతలు తొక్కించేందుకు అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ నిర్ణయం తీసుకుంది. ప్రఖ్యాత ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఖరగ్‌పూర్‌కు 5 మిలియన్ డాలర్ల (సుమారు రూ.46 కోట్ల) ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు ప్రకటించింది. దేశీయ సామాజిక సమస్యలకు ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొనడంతో పాటు భవిష్యత్ సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దడం ఈ భాగస్వామ్యం ప్రధాన ఉద్దేశం.

కీలక విభాగాల్లో నిధుల వినియోగం

ఆంగ్ల భాషా ఆధిపత్యాన్ని అధిగమించి భారతీయ భాషల్లో ఏఐ సాంకేతికతను విస్తరించడంపై పరిశోధకులు దృష్టి సారిస్తారు. దీనితో పాటు వ్యవసాయం, మెటీరియల్స్ సైన్స్, విద్యా సాంకేతికత (ఎడ్‌టెక్) రంగాల్లో క్షేత్రస్థాయి సవాళ్లను పరిష్కరించే ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇస్తారు. ఏఐ నైపుణ్యాలను కేవలం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకే పరిమితం చేయకుండా అన్ని విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులకు చేరువ చేయనున్నారు. ఇందుకోసం ఆధునిక పాఠ్యప్రణాళికల రూపకల్పనకు గూగుల్ తోడ్పాటు అందిస్తుంది.

క్యాంపస్‌లో నూతన ఏఐ ఫ్రేమ్‌వర్క్‌లు, పరిశోధనా సాధనాలను అభివృద్ధి చేసి వినూత్న సమూనాల రూపకల్పనకు అవసరమైన సాంకేతిక వాతావరణాన్ని బలోపేతం చేస్తారు.

సుందర్ పిచాయ్ ఏమన్నారంటే..

తన విద్యా ప్రయాణంలో కీలక పాత్ర పోషించిన ఐఐటీ ఖరగ్‌పూర్ తదుపరి తరం విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడటం ఎంతో సంతోషంగా ఉందని గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. భారతీయ భాషలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల్లో ఈ సంస్థ చేస్తున్న పరిశోధనల ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ చేరాలన్న లక్ష్యానికి ఈ నిధులు ఊతమిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశోధన, శిక్షణ, మౌలిక వసతులను ఒకే వేదికపైకి తీసుకురావడం విద్యాసంస్థలు--పరిశ్రమల భాగస్వామ్యంలో కీలక మైలురాయి కానుంది. అయితే, వివిధ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు, అమలు కాలపరిమితిపై స్పష్టత రావాల్సి ఉంది.

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌కు రూ.2 కోట్ల భారీ జరిమానా



హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ల పరిష్కారంలో నిబంధనలు ఉల్లంఘించినందుకు ప్రముఖ బీమా సంస్థ స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్‌కు భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) రూ.2 కోట్ల భారీ జరిమానా విధించింది. కోవిడ్-19 సహా పలు ఆరోగ్య బీమా క్లెయిమ్‌లను సరైన కారణాలు లేకుండా తిరస్కరించడం, పాలసీ నిబంధనలకు విరుద్ధంగా క్లెయిమ్ మొత్తాల్లో కోతలు విధించడం వంటి అంశాలను నియంత్రణ సంస్థ తీవ్రంగా పరిగణించింది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. 2022 జనవరి 31 నుంచి ఫిబ్రవరి 11 వరకు స్టార్ హెల్త్ కార్యకలాపాలపై నిర్వహించిన తనిఖీల్లో ఈ ఉల్లంఘనలు వెలుగుచూశాయి. ముఖ్యంగా కోవిడ్ బాధితులకు ఆసుపత్రిలో చికిత్స అవసరం లేదనే కారణంతో కొన్ని క్లెయిమ్‌లను తిరస్కరించినట్లు ఐఆర్‌డీఏఐ గుర్తించింది. వైద్యుల సూచనలు, పాలసీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించలేదని అభ్యంతరం వ్యక్తం చేసింది. కొన్ని సందర్భాల్లో నియంత్రణ సంస్థ తప్పులను ఎత్తిచూపిన తర్వాతే బీమా మొత్తాలను చెల్లించినట్లు పేర్కొంది. మరోవైపు, క్లెయిమ్‌లను తిరస్కరించినప్పుడు లేదా చెల్లింపు మొత్తాన్ని తగ్గించినప్పుడు అందుకు సంబంధించిన నిర్దిష్ట పాలసీ నిబంధనలను వినియోగదారులకు వివరించలేదని ఐఆర్‌డీఏఐ గుర్తించింది. దీంతో తమ క్లెయిమ్‌లు ఎందుకు తిరస్కరణకు గురయ్యాయో తెలుసుకోవడంతో పాటు, ఆ నిర్ణయాలను సవాలు చేసే అవకాశం పాలసీదారులకు లేకుండా పోయిందని అభిప్రాయపడింది. ఈ ఉల్లంఘనలకు సంబంధించి రూ.1 కోటి జరిమానా కోవిడ్ క్లెయిమ్‌ల తిరస్కరణకు, మరో రూ.1 కోటి పాలసీ నిబంధనలకు విరుద్ధమైన కోతలు, క్లెయిమ్ నిర్ణయాలపై సరైన సమాచారం ఇవ్వకపోవడానికి విధించింది. ఈ జరిమానాను 45 రోజుల్లోగా చెల్లించాలని ఆదేశించింది. అంతేకాకుండా, నెట్‌వర్క్ ఆసుపత్రులతో కుదుర్చుకున్న రాయితీలు ఆసుపత్రి బిల్లుల్లో చూపించకపోవడంపై హెచ్చరించింది. ఇకపై క్లెయిమ్ సెటిల్‌మెంట్ లేఖల్లో ఆమోదించిన మొత్తం, తిరస్కరించిన మొత్తం, చెల్లింపునకు అర్హత లేని ఖర్చులు, రాయితీలు, బీమా మొత్తంలో తగ్గింపులను విడివిడిగా పేర్కొనాలని స్పష్టం చేసింది. ఉత్తర్వులను కంపెనీ బోర్డు ముందు ఉంచి, 90 రోజుల్లోగా చర్యల నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ జరిమానాపై అందుబాటులో ఉన్న తదుపరి చర్యలను పరిశీలిస్తున్నట్లు స్టార్ హెల్త్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెల్లడించింది.

ఎఫ్‌బీఐ క్రైమ్ డేటాబేస్‌పై సైబర్ దాడి కలకలం

అమెరికా అత్యున్నత దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) సైబర్ భద్రతా వ్యవస్థలపై మరోసారి తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా నేర పరిశోధనలు, అరెస్టు వారెంట్లు, నిందితుల గుర్తింపు వంటి అత్యంత సున్నితమైన సమాచారాన్ని భద్రపరిచే ఎఫ్‌బీఐ కీలక విభాగం 'నేషనల్ క్రైమ్ ఇన్ఫర్మేషన్ సెంటర్' (ఎన్‌సీఐసీ)లోకి హ్యాకర్లు చొరబడినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఏడాది సెప్టెంబరులో ఉద్యోగ నియామకాల పోర్టల్‌పై జరిగిన దాడి తర్వాత, తాజాగా కీలక డేటాబేస్ లక్ష్యంగా మారడం అమెరికా ప్రభుత్వ డిజిటల్ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

పోలీసు వ్యవస్థకు కీలకంగా ఎన్‌సీఐసీ

1967లో ఏర్పాటైన ఎన్‌సీఐసీని ఎఫ్‌బీఐలోని క్రిమినల్ జస్టిస్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (సీజేఐఎస్) విభాగం నిర్వహిస్తోంది. అమెరికాలోని 50 రాష్ట్రాలు, సమాఖ్య, స్థానిక, చట్ట అమలు సంస్థలతో పాటు అనుమతి పొందిన కొన్ని విదేశీ ఏజెన్సీలు దీన్ని వినియోగిస్తాయి. పెండింగ్ అరెస్టు వారెంట్లు, పరారీలో ఉన్న నేరస్థులు, అదృశ్యమైన వ్యక్తులు, దొంగిలించిన వాహనాలు, ఆయుధాల రికార్డులతో పాటు ఉగ్రవాద ముప్పుల గుర్తింపునకు ఇది కీలక ఆధారం. ఈ డేటాబేస్‌లోకి అనధికారికంగా ప్రవేశిస్తే నేర పరిశోధనల గోప్యత, క్షేత్రస్థాయి పోలీసు కార్యకలాపాల భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉంది.

సెప్టెంబరు ఘటన.. తాజా దర్యాప్తు

గత సెప్టెంబరు 23న ఎఫ్‌బీఐకి చెందిన టఎఐయిశీఎం.స్వశీజ పోర్టల్‌పై సైబర్ దాడి జరిగినట్లు సంస్థ అధికారికంగా ధ్రువీకరించింది. అందులో దరఖాస్తుదారుల వ్యక్తిగత సమాచారానికి ముప్పు ఏర్పడినట్లు అప్పట్లో ప్రకటించింది. అయితే, సెప్టెంబరు ఘటనకు, తాజా ఎన్‌సీఐసీ దాడికి మధ్య ప్రత్యక్ష సంబంధం ఉన్నట్లు ఇప్పటివరకు ఎలాంటి నిర్ధారణ లేదు. సీఎన్ఎన్, రాయిటర్స్ వంటి అంతర్జాతీయ వార్తా సంస్థల నివేదికల ప్రకారం



ఎఫ్‌బీఐ ఈ వ్యవహారంపై అంతర్గత దర్యాప్తు ముమ్మరం చేసింది. అయితే, ఈ ఘటనపై ఎఫ్‌బీఐ నుంచి ఇంకా అధికారిక బహిరంగ ప్రకటన వెలువడలేదు. హ్యాకర్లు వ్యవస్థలోకి ఏ మేరకు చొరబడ్డారు? డేటాను తస్కరించారా? పోలీసు సేవలకు అంతరాయం కలిగిందా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

టీమిండియా బ్యాటర్ల అరుదైన ఫీట్..
94 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి!

న్యూజిలాండ్‌తో టెస్టులో భారత బ్యాటర్ల అరుదైన రికార్డు

విదేశీ గడ్డపై తొలిసారి టాప్-5 బ్యాటర్లందరి నుంచీ 50కి పైగా రన్స్

సెంచరీతో మెరిసిన కేఎల్ రాహుల్, 98 పరుగుల వద్ద ఔటైన కెప్టెన్ గిల్

రాహుల్, జైస్వాల్, పడిక్కల్, గిల్, పంత్ అందరూ హాఫ్ సెంచరీ మార్క్ దాటిన వైనం



న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా వెల్లింగ్‌టన్‌లోని బేసిన్ రిజర్వ్ మైదానంలో టీమిండియా బ్యాటర్లు పరుగుల వరద పారించారు. తొలి టెస్టులో మొదటి ఇన్నింగ్స్ లో భారత టాప్-5 బ్యాటర్లు అందరూ 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసి చరిత్ర సృష్టించారు. భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇది ఐదోసారి కాగా, విదేశీ గడ్డపై ఇలాంటి ఘనత సాధించడం మాత్రం ఇదే తొలిసారి కావడం విశేషం. 94 ఏళ్ల భారత టెస్ట్ చరిత్రలో ఏ పర్యటనలోనూ ఈ ఫీట్ నమోదు కాలేదు. తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్‌ను 368 పరుగులకు ఆలౌట్ చేసిన భారత్, మూడో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టానికి 486 పరుగుల భారీ స్కోరుతో పటిష్ఠ స్థితిలో నిలిచింది. ఈ ఇన్నింగ్స్‌లో భారత బ్యాటింగ్ లైనప్ అద్భుతంగా రాణించింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (85), కేఎల్ రాహుల్ (136) తొలి వికెట్‌కు 130 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ తర్వాత వచ్చిన దేవదత్ పడిక్కల్ (80) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (98) తృటిలో సెంచరీ చేజార్చుకుని నిరాశగా వెనుదిరిగాడు. చివర్లో రిషభ్ పంత్ కూడా దూకుడుగా ఆడి 62 బంతుల్లో 55 పరుగులతో అజేయంగా నిలిచాడు.

కేఎల్ రాహుల్ రికార్డుల మోత

ఈ మ్యాచ్‌లో అద్భుత శతకంతో మెరిసిన కేఎల్ రాహుల్ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. న్యూజిలాండ్ గడ్డపై తన తొలి టెస్ట్ ఇన్నింగ్స్‌లోనే సెంచరీ సాధించిన మూడో భారత ఆటగాడిగా నిలిచాడు. గతంలో 1976లో సునీల్ గవాస్కర్ (116), సురీందర్ అమర్‌నాథ్ (124) ఈ ఘనత సాధించారు. అంతేకాకుండా, అన్ని సేనా (సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లోనూ టెస్ట్ సెంచరీ చేసిన ఐదో భారత క్రికెటర్‌గా రాహుల్ నిలిచాడు. తన ఇన్నింగ్స్‌లో రాహుల్.. జైస్వాల్‌తో కలిసి 130 పరుగులు, పడిక్కల్‌తో కలిసి 165 పరుగుల కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఈ ప్రదర్శనతో టీమిండియా ప్రస్తుతం 118 పరుగుల ఆధిక్యంతో మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది.

స్పోర్ట్స్

డబ్ల్యూటీసీలో సరికొత్త చరిత్ర:

3000 పరుగులతో గిల్ సరికొత్త రికార్డు..

వెంటే పంత్!

డబ్ల్యూటీసీలో 3,000 పరుగులు సాధించిన తొలి భారతీయుడిగా గిల్

98 పరుగుల వద్ద ఔటై సెంచరీ చేజార్చుకున్న భారత కెప్టెన్

3,000 పరుగుల మార్కును దాటిన రెండో భారత బ్యాటర్‌గా రిషబ్ పంత్

ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే తొలి వికెట్ కీపర్‌గా పంత్ రికార్డు

136 పరుగులతో సేనా దేశాల్లో సెంచరీలు పూర్తి చేసిన తొలి ఓపెనర్‌గా రాహుల్



భారత టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) చరిత్రలో 3,000 పరుగుల మైలురాయిని అందుకున్న మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లోని బేసిన్ రిజర్వ్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ మూడో రోజు ఆటలో గిల్ ఈ ఘనత సాధించాడు. దూకుడుగా ఆడి 98 పరుగులు చేసిన అతడు.. గ్లెన్ ఫిలిప్స్ బౌలింగ్‌లో భారీ సిక్సర్‌తో ఈ రికార్డును చేరుకున్నాడు. అయితే కేవలం రెండు పరుగుల తేడాతో సెంచరీని చేజార్చుకున్నాడు. గిల్ రికార్డు సాధించిన కాసేపటికే స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కూడా ఇదే మైలురాయిని అధిగమించాడు. డబ్ల్యూటీసీలో 3,000 పరుగులు పూర్తి చేసిన రెండో భారత బ్యాటర్‌గా పంత్ నిలిచాడు. అంతేకాకుండా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే తొలి వికెట్ కీపర్‌గా సరికొత్త చరిత్ర లిఖించాడు. 123వ ఓవర్‌లో బౌండరీ బాది తన 22వ టెస్ట్ హాఫ్ సెంచరీతో పాటు ఈ రికార్డును అందుకున్నాడు. వీరిద్దరి ఘనతపై బీసీసీఐ 'ఎక్స్' వేదికగా ప్రత్యేకంగా అభినందనలు తెలిపింది. ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్ బౌలర్లపై సంపూర్ణ ఆధిపత్యం చెలాయించారు. ఓపెనర్ కేఎల్ రాహుల్ 136 పరుగులతో భారీ సెంచరీ బాదాడు. తద్వారా సేనా (దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాలన్నింటిలోనూ టెస్ట్ సెంచరీలు సాధించిన తొలి భారత ఓపెనర్‌గా చరిత్రకెక్కాడు. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ 85, దేవదత్ పడిక్కల్ 80 పరుగులు చేశారు. విదేశీ గడ్డపై జరిగిన ఒక టెస్ట్ ఇన్నింగ్స్‌లో భారత్‌కు చెందిన టాప్-5 బ్యాటర్లందరూ 50కి పైగా పరుగులు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 4 వికెట్లకు 486 పరుగులు చేసి, 118 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.

ఊహించని నిర్ణయం: ధోనీ రిటైర్మెంట్‌పై జహీర్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఐపీఎల్‌లో ఆటగాడిగా రిటైర్మెంట్ ప్రకటించిన ఎంఎస్ ధోనీ

రాబోయే 2027 సీజన్ నుంచి చెన్నై సూపర్ కింగ్స్ మెంటార్‌గా కొత్త ప్రయాణం

ధోనీ వీడ్కోలు నిర్ణయం తనను ఆశ్చర్యపరిచిందన్న హెడ్ కోచ్ జహీర్ ఖాన్



టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఐపీఎల్‌లో ఆటగాడిగా తన ప్రయాణానికి ముగింపు పలికిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్టుతో సుదీర్ఘ అనుబంధం ఉన్న ధోనీ, ప్లేయర్‌గా రిటైర్మెంట్ తీసుకుని 2027 సీజన్ నుంచి జట్టు మెంటార్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ అనూహ్య నిర్ణయంపై సీఎస్‌కే హెడ్ కోచ్ జహీర్ ఖాన్ స్పందిస్తూ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ధోనీ రిటైర్మెంట్ నిర్ణయం వ్యక్తిగతంగా తనను ఆశ్చర్యానికి గురిచేసిందని జహీర్ ఖాన్ పేర్కొన్నాడు. అయితే ఏ సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలో ధోనీకి బాగా తెలుసని చెప్పాడు. పిక్క కండరాల గాయం కారణంగా ధోనీ 2026 ఐపీఎల్ సీజన్‌కు పూర్తిగా దూరమయ్యాడు. అతడు చివరిసారిగా 2025 సీజన్‌లో మైదానంలో కనిపించాడు. నవంబర్ 17న ప్లేయర్ రిటెన్షన్ జాబితా విడుదలైన సమయంలో ధోనీని మెంటార్‌గా నియమిస్తున్నట్లు సీఎస్‌కే యాజమాన్యం ప్రకటించింది. 2008 నుంచి 19 సీజన్ల పాటు ఐపీఎల్‌లో కొనసాగిన ధోనీ, మొత్తం 278 మ్యాచ్‌లలో 5,439 పరుగులు సాధించాడు. కెప్టెన్‌గా సీఎస్‌కే జట్టుకు 5 ఐపీఎల్ టైటిళ్లు, 2 ఛాంపియన్స్ లీగ్ ట్రోఫీలను అందించాడు. ఆటగాడిగా బరిలోకి దిగకపోయినా, రాబోయే సీజన్లలో మెంటార్‌గా అతడు ఇచ్చే సూచనలు జట్టుకు కొండంత బలాన్నిస్తాయని యాజమాన్యం భావిస్తోంది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512